ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 16 పేజీలు



## అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత

- అడవులు కేవలం వనరులు కాదు భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు
- భద్రాద్రి జిల్లాలో అటవీ అమరవీరుల దినోత్సవం
- పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

16వ పేజీలో...



# ఈ కేవైసీ.. తప్పనిసరి

2 లో..

**కుటుంబ సభ్యులంతా ఈ కేవైసీ చేయించుకోవాలి**

**ఈ నెల నుండి బియ్యం పంపిణీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేసే ప్రక్రియ ప్రారంభించింది. మార్చి 30న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా జులై 14నలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. కొత్త రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెల నుంచి రేషన్ బియ్యం అందజేస్తున్నారు. కొంతకాలంగా రేషన్ కార్డులు లేకపోవడంతో ఎంతోమంది పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. రేషన్ బియ్యం అందజేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. ఇక కొత్త కార్డులకు ఈ కేవైసీ చేయించుకుంటేనే రేషన్ బియ్యం ఇస్తామని అధికారులు పేర్కొంటున్నారు.



16వ పేజీలో...

# అటవీ సంపదను బాధ్యతగా కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి**

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం



# పేలిన.. తూటా

**ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..**

భద్రాచలం, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు ఛత్తీస్‌గఢ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతిచెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.

- కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి..
- ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు..
- విమానంలో రాయపూర్‌కు తరలింపు..

2 లో..

# పేలిన తూటా..

**కేంద్ర కమిటీ సభ్యుడితో పాటు 10మంది మావోయిస్టుల మృతి..**

**ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు.. విమానంలో రాయపూర్‌కు తరలింపు..**



**భద్రాచలం, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతిచెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరోపక్క సత్తర్ వంతెన ప్రాంతంలో 800మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన మందుపాతరలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ఎల్‌ఈడి మందు పాతర పేళడంతో సెర్చ్ అపరేషన్‌లో ఉన్న భద్రత బలగాల ఇన్‌స్పెక్టర్ దివాన్‌సింగ్ గుర్జార్, కానిస్టేబుల్ ఆలం మునేష్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని హుటాహుటిన విమానంలో రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని, సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో పచ్చటి చెట్ల ఆకులపై రక్తపు మరకలు మరోసారి ఎర్రవనంగా మార్చాయి. ఇప్పటికే కొంతకాలంగా కాల్పుల మోతలతో అట్టడుకిపోయిన దండకారణ్యం రెండు మాసాలుగా పడుతున్న వర్షాలతో అభయారణ్యం ఒక్కసారిగా పచ్చటి చీర పర్చినట్లుగా మారిపోయింది. దండకారణ్యంలో పగలు, రేయి బేధంలేకుండా భద్రత బలగాలు ఇంక చెట్టు, పుట్ట శోదిస్తునే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్‌లో జరిగిన ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే తిరిగి కేంద్ర కమిటీ మావోయిస్టు నేత పాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాయకుడిగా తెలుస్తుంది. ఈయనతో పాటు పదిమంది మావోయిస్టులను కోల్పోవడం ఆపార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ నెల 21నుండి మావోయిస్టు పార్టీ స్థాపన వార్షికోత్సవాలు జరుపుకోవడానికి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇప్పటికే సన్నదమవుతున్న తరుణంలో పిఎల్జిఏ బలగాలకు భారీ నష్టం చవిచూడవల్సి వచ్చింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.

## ఈ కేవైసీ.. తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి..)

కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులంతా ఈ కేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు. అదేవిధంగా చౌక ధరల దుకాణాలకు వెళ్లి ఈ పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్దులను అప్డేట్ చేయించుకోవాలి. లేని పక్షంలో బియ్యం ఇవ్వడం ఇబ్బంది కలుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వము సూచిస్తున్నప్పటికీ నిర్లక్ష్యం చేశారు. దీంతో అధికారులు ఈ కేవైసీ తప్పనిసరి అని పేర్కొంటున్నారు. కొత్తగా జిల్లాలో రేషన్ కార్డులు పొందిన వారికి సెప్టెంబర్ నెల రేషన్ కూడా కేటాయించారు. బినామీలు బియ్యం తీసుకోకుండా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వము పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఆధార్ కార్డును ఆధార్ కార్డును ఈపాస్ యంత్రానికి అనుసంధానం చేయడంతో బినామీలు బియ్యం తీసుకునేందుకు వీలు లేకుండా పోయింది. ఈ క్రమంలోనే ఈ కేవైసీ నిబంధన అమలు చేస్తున్నారు. తక్కువ ఆధార్ కేంద్రాలు ఉండడంతో రేషన్ కార్డు కలిగిన వారు ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి ఒక ఆధార్ కేంద్రం ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. కొన్ని మండలాల ప్రజలు పక్క మండలాలకు వెళ్లి ఆధార్ కేంద్రంలో రేషన్ కార్డులను అప్డేట్ చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా కొందరు ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒకవేళ ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్డేట్ ప్రక్రియ పూర్తి చేయించుకున్నప్పటికీ ఈ కేవైసీ ప్రక్రియలో వేలిముద్రలు రావడం లేదు. ఆధార్ అప్డేట్ చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ఈ కేవైసీ పూర్తికాక రేషన్ బియ్యము పొందలేని పరిస్థితి నెలకొంటుంది. సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య పెరిగింది. ఇప్పటికీ ఎంతోమంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ కావడంతో ప్రతి సోమవారము కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో సైతం ప్రజలు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రతి ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డు అవసరం కావడంతో అర్హులంతా కార్డుల కోసం ఎగబడుతున్నారు.

# వామ్మో మళ్లీ పులి

**ములుగు పరిసర గ్రామాల్లో సంచరిస్తున్న పెద్దపులి**

**బెంబేలెత్తుతున్న ఆయా గ్రామాల ప్రజలు**

**ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణలోనే పెద్దపులి**

**ట్రాప్ కెమెరాలు సిబ్బందితో పర్యవేక్షణ**

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి**

**ములుగు డిఎఫ్ రాహుల్ కిషన్ జాదవ్**

**ములుగు రేంజర్ డోలి శంకర్**



**ములుగు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ములుగు జిల్లా పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రజలు గుర్తిస్తున్నారు. జిల్లాలో పెద్దపులి మళ్లీ సెంచరిస్తూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తుంది. గత కొన్ని రోజులుగా పులి సంచారం పలు గ్రామాల్లో కనిపించడంతో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి సంచరించిన గ్రామ శివారు అటవీ ప్రాంతాలలో ట్రాప్ కెమెరాలు పెట్టి అధికారులు పర్యవేక్షి స్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని వారు సూచిస్తున్నారు. బుధవారం పత్తిపల్లి గ్రామ శివారు పొలాల్లో పులిపాద ముద్రలు గుర్తించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ములుగు రేంజర్ డోలి శంకర్ పులి పాదముద్రలను పరిశీలించి పత్తిపల్లి చిన్న గుంటూరు పల్లి పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు ధ్రువీకరించారు. ప్రజలు పులికి హాని తలపెట్ట వద్దని ఎలాంటి కదలికలు గమనించిన వెంటనే అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఇప్పటికే పులి పాకాల రిజర్వ్ ఫారెస్ట్ నుండి పత్తిపల్లి ఎదల చెరువు, బుగ్గ చెరువు దాక తిరుగుతూ కనిపించిందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. తర్వాత రోజుల్లో పులిగుండం, జాకారం, సింగర కుంట పల్లె దామర చెరువు మీదుగా నర్సాపూర్ పొలాలకు చేరిందాన్ని పాదముద్రల ఆధారంగా అంచనా వేశారు. దీంతో రేంజర్ డోలి శంకర్ ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు బేస్ క్యాంప్ సిబ్బందితో సుమారు 20 మంది ప్రత్యేక బృందంగా ఏర్పాటై పులి కదలికపై నిఘా పెట్టారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్ప చెరువు మీదుగా వానగుట్టకు చేరినట్లు అధికారులు గుర్తించారు. అక్కడ పులి గాండ్రింపులు వినిపించడంతో పశువులు భయంతో గ్రామాల వైపు పరుగులు పెట్టినట్లు పశువుల కాపర్లు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పులి కదలికలను ట్రాప్ కెమెరాలు మానవ వనరుల ద్వారా నిఘ లో ఉంచామని అధికారులు వెల్లడించారు. పులి రక్షణతో పాటు ప్రజల భద్రత చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. పులి సహజ వాతావరణంలోనే సంచరిస్తుందని, దానికి ఎటువంటి హాని జరగకుండా చూడటం తమ బాధ్యత అని రేంజర్ శంకర్ తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా కదలిక గమనించిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ప్రత్యేక బృందంగా ఏర్పడి పులి సంచారని గమనిస్తున్నామని ఆయన తెలిపారు. ములుగులో పెద్దపులి ప్రవేశించినప్పటినుండి టీం ఏర్పాటు చేసి పులిని అనుసరిస్తున్నామని ట్రాప్ కెమెరాలతో పాదముద్రల ఆధారంగా పులి సంచరించే ప్రదేశాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పులి భద్రతకు ప్రాధాన్యమిస్తూ స్థానికులు పశువులు, పశువుల కాపరులకు ఆయా గ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ స్పష్టం చేశారు.

## అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహదేవపూర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**



విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం మహదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్‌ను ఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్‌కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాకు లింకులు

**లబోదిబోమంటున్న రైతన్నలు**

**అడ్రస్ లేని వ్యవసాయ శాఖ అధికారులు**

**అధికారుల ఆదేశాలు బేఖాతరు**

**ఇష్టారాజ్యంగా ఎరువుల విక్రయాలు**

**యూరియా బ్లాక్ చేసి, అధిక ధరలకు విక్రయాలు**

**చిట్యాల, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



రైతన్నలను అదును చూసి దెబ్బ కొడుతున్న ఫర్టిలైజర్ షాపు ల యజమానులు. ఇదేంటని ప్రశ్నిస్తే యూరియా బంద్. ఫర్టిలైజర్ షాపు యజమానుల అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులు అడ్రస్ లేకుండా పోయారని రైతులు మండిపడుతున్నారు. యూరియాను బ్లాక్ చేసి అత్యధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలో 15 ఎరువుల షాపుల్లో యూరియా విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యూరియా కోసం రైతులు అదను పోతుందని పట్టేదారు పాసుపుస్తకాలను పట్టుకొని విక్రయ కేంద్రాల వద్ద బారులు తీస్తున్న నేపథ్యంలో ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతుల పంట పొలాల అదను ఆసరాగా చేసుకొని యూరియా బస్తాలకు ఇతర పురుగు మందులను లింకు పెట్టి విక్రయించడం పరిపాటిగా మారిందనీ రైతాంగం వాపోతున్నారు. దీనిని నివారించాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమై చోద్యం చూస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఓ డితల గ్రామానికి చెందిన సుద్దాల ఆగయ్య ఫర్టిలైజర్ షాపులో గురువారం యూరియాను వికరించారు. యూరియా బస్తాకు రూ 266 ధర ఉండగా రూ600 విలువచేసే నానో డిఐపిని లింకు పెట్టి విక్రయించిన బిల్లు భావు సింగ్ పల్లి గ్రామంలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. రూ 26 6 వరకు విక్రయించాల్సిన యూరియా బస్తాను మొదటి పేజీలో బిల్లు సక్రమంగా రాస్తూ బ్యాక్ పేజీలో రూ 300 లాగుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎరువులకు పురుగుమందులను విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లాస్థాయి అధికారులు గతంలో హెచ్చరించినప్పటికీ అది ఆచరణలో అమలు కావడం లేదని సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాను డీఏపీ లిక్కర్ తో పాటు , 20 20 లిక్విడ్, పొటాష్ లిక్విడ్, బయో గుళికలను లింకు పెట్టి విక్రయిస్తూ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఫర్టిలైజర్, పెర్టీ సైడ్స్ యజమానులు నిలువెల్లా దోపిడీ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, షాపులను తనిఖీ చేపట్టి లింకుల వ్యవస్థను రూపుమాపాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అన్న చందంగా తమ పరిస్థితి గోచరిస్తుందని రైతాంగం వాపోతున్నారు.

## నాగన్నను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

తల్లాడ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్నను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, కోడూరు రాము, జక్కంపూడి రమేష్, వెంకటేశ్వర్లు, గుండ్ల నాగులు, మీరా, షేక్ జమాల్ తదితరులున్నారు.

## పిడుగుపాటు తో మృతి చెందిన యువకుడి కి ఎమ్మెల్యే సంతాపం.

*.. సత్తుపల్లి సెప్టెంబర్ 11 ప్రభాత వార్త*

సత్తుపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ మహేష్ పొలంలో పశువులను మేపుతూ ఉండగా ఆకస్మికంగా పిడుగు పడి బుధవారం అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మహేష్ పిడుగుపాటుతో మరణించడం పట్ల గురువారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.యువకుని అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాంటి అనూహ్య ఘటనలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.

## తాళ్లగూడెంలో విద్యుత్ సమస్య పరిష్కారం



*౨ కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఎస్బిఐ,డిసిసిబి బ్యాంకు బజారులో తక్కువ వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న సమస్యను గురువారం ట్రాన్స్ కో అధికారు లు,సిబ్బంది పరిష్కరించారు.కొత్త లింగా ల ఏడి వై వి ఆనంద్ కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు సారధ్యంలో సిబ్బంది విద్యు త్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు.విద్యుత్ సమస్యను పరిష్కరించినందుకు డి ఈ, ఏ ఈ, లైన్మె న్ ముడిక శ్రీనివాస్ కు పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,మాజీ ఎంపి టిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాజీపాలవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, గ్రామ ప్రజలు, విద్యుత్ వినియోగాలు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ

*అనంతగిరి సెప్టెంబర్ 11 ప్రభాత వార్త:*

పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది.ఈ సంఘటన ప్రజల్లో భయాందోళన రేకెత్తించింది.ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిదేపల్లి రాధకృష్ణా ఇంట్లో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం తెరిచి సుమారు 2తులాల బంగారం అపహరించుకపోయినట్లు బాధితుడు రాధకృష్ణా కూతురు ఇదిరాల సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.ఉదయం ఇంట్లో నివసించే వారు తమ వ్యక్తి గత పనులు,వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చి గదిలోకి వెళ్లి చూడగా బీరువా నుండి ఓ కవర్ కింద పడి ఉండడం గమనించి బీరువా తెరిచి చూడగా లాకర్లో ఉన్న బంగారం లేకపోవడంతో కోదాడలో ఉన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ఎస్సై నవీన్ కుమార్ క్లూస్‌టీం బృందానికి సమాచారం ఇవ్వడంతో చోరీ జరిగిన ఇంట్లో చోరీ చేసేందుకు ఉపయోగించిన వస్తువుల ఆనవాళ్లను సేకరించారు.ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ పూర్తి స్థాయి విచారణ చేపట్టి చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఇప్పటికే పోలీసులు చోరీ పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారని వారు అన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి



*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

ఈ నెల 17న భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం ఆఫీస్‌లో పార్టీ మండల కమిటి సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం మట్టి మనుషులు జరిపి చారిత్రక పోరాటంలో 4 వేల మంది మరణించారని అట్టి పోరాటాన్ని మోడి ప్రభుత్వం మత కోణంలో ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. 17న జరిగే వారోత్సవ సభకు సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ ఎంఎ బేబి హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, డివిజనల్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడినడ, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, ఆదోని జీవరత్నం, షేక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, ఐలూరి రామిరెడ్డి, కట్టా దరగయ్య, పేరసాని వెంకటయ్య, కర్లకంఠ శ్రీనివాసరావు, మేడి బిక్షం, చావా సతీష్, అనుమోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయితీ నందు టిబి యుక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ డాక్టర్ ప్రత్యూష సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ టిబి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ వేణుగోపాల్, టిబి నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య, నూతనకల్ పంచాయతీ కార్యదర్శి శీలం రాంబాబు, టీబి చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్, టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ ఆర్. సంజీవ్‌కుమార్, హెచ్‌వి.ర్యూన్సీ, ఎఎన్‌ఎం శ్రావణ సంధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో సమస్యలపై డిపిఓ విచారణ

*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో పలు సమస్యలను డిపిఓ ఆశాలత అడిగి తెలుసుకున్నారు. ఇటీవల వర్షాలు కురిసినప్పుడు దళితుల ఇళ్ళ పక్కనే ఎన్‌ఎస్‌పి కెనాల్ ఉండగా ఆ నీరు ఇళ్ళలోకి చేరడంతో పాటు శానిటేషన్ కార్యక్రమాలు ఇబ్బంది ఉండటంతో బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో డిపిఓ గురువారం ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, ఏఈలు ఆయేషా, కార్తీక్‌లతో కలిసి సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం కాలువ ప్రక్కనే డ్రైన్లు నిర్మించడం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని ఇరిగేషన్ ఏఈ ఆయేషాను ఆదేశించారు. ఇళ్ళ ముందు డ్రైన్ల కోసం పీఆర్ ఏఈను అంచనాలు తయారుచేయమని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, కార్యదర్శులు ఎన్‌యుఎంవి. కృష్ణారావు, అన్నారుగూడెం కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు, చింపల రాజు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*మధిర సెప్టెంబర్ 11 ప్రభాతవా*



మధిర పట్టణం నుండి ఆత్కూరు కు వెళ్లే బైపాస్ రోడ్డు పక్కన నీటిగుంటలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ కాలనీలో నివాసముంటున్న ఉప్పతల జమలయ్య (45) బీరువాలు తయారీ రిపేర్ పనులు చేస్తూ ఉంటాడు. ఇతను రెండు రోజులు గా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలలో ఈయన ఆచూకీ కోసం వెతికినట్లు తెలిసింది. ఇతను షుగర్ బీపీ తో బాధపడుతుంటాడని మధిర నుండి ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి ఉంటాడని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా గురువారం సాయంత్రం నీటిగుంట పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గుర్తించిన ఆ రహదారిపై వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడం తో సంఘటన స్థలానికి చేరుకున్న మధిర పట్టణ పోలీసులు మృతుడు హనుమాన్ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పంచనామా నిర్వహించి మృతదేహానికి శవపంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఒక కొడుకు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*



ఖమ్మం నగరంలోని వేణు గోపాల్ నగర్ వద్ద సాగర్ కెనాల్ లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృత దేహం గురువారం లభ్యమైంది. అట్టి శవం కుళ్లిపోయి ఉంది. తెలుపు,నలుపు అద్ద గీతల టీ షర్టు, కాటన్ ప్యాంట్ తో ఉన్నాడు.ఎత్తు సుమారు 5ఫీ5. ఉంటాడు. వయసు 30 40సంవత్సరాలు . .అట్టి శవాన్ని ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ గది లో భద్రపర్చడ మైనది ఇట్టి శవాన్ని ఎవరైనా గుర్తు పడితే ఖమ్మం 2 వ పట్టణ ఇన్స్ పెక్టర్ ను సంప్రదించా లని పోలీసులు కోరారు..ఇన్స్ పెక్టర్ సెల్ నెంబర్ .8712659110, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712659112.

## చివరి భూముల వరకు నీరందించాలి

*తల్లాడ, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పినపాక రెవెన్యూ పరిధిలోని వైరా ప్రాజెక్టు నాలుగవ నంబర్ కాలువలో ఉన్న చెత్తను పూడికను తొలగించి చివరి భూముల వరకు నీరందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో సాగునీటి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉన్నా సరైన ప్రణాళిక లేక కాలువలను ఖరీఫ్ సీజన్‌కు ముందే రిపేర్లు చేయించని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. సాగునీటి అధికారి డిఈ మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి, శీలం సత్యనారాయణరెడ్డి, కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, శీలం ఫకీరమ్మ, ఆదూరి జీవరత్నం, పులి కృష్ణయ్య, షేక్ నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బడుగు బలహీన వర్గాలను వంచించింది బిఆర్ఎస్సే

### - ఎన్ని అడ్డంకులున్నా రాజీవ్ యువవికాసం ముందుకు సాగుతుంది

### - కేటిఆర్ పర్యటన వల్ల ఉపయోగం ఏంటీ

### - ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతం



*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*

దళిత, బడుగు, బలహీన వర్గాలను వంచించింది బీఆర్ఎస్ పార్టీయే అని ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతం అన్నారు. ముందుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకోగా అనంతరం తెలంగాణ టూరిజం హోటల్లో ఏర్పాటు చేసిన దళిత ప్రజా అవగాహన సదస్సు ప్రత్యేక కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ముందుకు శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక ఎంఎల్ఏ డా. తెల్లం వెంకట్రావు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. 2047 విజన్ సాకారం కావడానికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ప్రయత్నం చేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం సంక్షేమ పథకాన్ని ముందుకు పోకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, ఆ పార్టీ కోర్టులో కేసులు వేసి ప్రజలకు అన్యాయం చేస్తోందన్నారు. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగానే ఉందని, అందుకే తాము కూడా పథకం అమలయ్యేందుకు కోర్టులో పిటీషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. దళితబందు పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం గులాబీ కండువాలు కప్పుకున్న వారికే అందించిందని, అందులో ఆపార్టీకి చెందిన వారు లక్షల రూపాయల కమీషన్లు దండుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మేలు చేసేందుకు పథకం తీసుకొచ్చామంటూ ప్రచారం చేసుకున్న పార్టీలో పెద్దలే కమీషన్ల కోసం కక్కుర్తి పడి లబ్దిదారులను వేదింపులకు గురిచేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కేటీఆర్ పర్యటన వల్ల ఈ ప్రాంతానికి ఒరిగేదేమీ లేదని, మొన్నటివరకు అధికారంలో ఉన్న సమయంలో లేని పర్యనలు ఇప్పుడెందుకన్నారు. దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి అందుకు తార్కాణం అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న దళితుల సమస్యలపై ఇక్కడున్న నాయకులతో చర్చించి రాజ్యాంగ బద్దంగా అందరికీ ఆ ఫలాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఫ్ఎల్ఎన్, టిఎల్ఎం మేళ

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*






భద్రాచలం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్.ఎల్.ఎన్ ,టి.ఎల్.ఎం మేళాను మండల విద్యాధికారి తోటమల రమ ఆధ్వర్యంలో నిర్వహించారు. అందరూ ఉపాధ్యాయులు ఎంతో చక్కగా టిఎల్ఎం ను తయారు చేశారు. విద్యార్థులు సామర్థ్యాలను సాధించడానికి టి.ఎల్.ఎమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అందరు ఉపాధ్యాయులు టిఎల్ఎం ఉపయోగించి పాఠ్య బోధన చేయాలని, మండలంలో బెస్ట్ గా ఎంపికైన టిఎల్ఎం ను జిల్లాకి పంపించడం జరుగుతుందని మండల విద్యాధికారి తోట మల్ల రమ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజా ,కే. శ్రీనివాసరావు, ఎంపీ యుపిఎస్ జగదీష్ కాలనీ ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్, సిఆర్పిలు పాల్గొన్నారు.

## భవిత కేంద్ర నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎంఈఓ

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలానికి నూతనంగా మంజూరైన దివ్యాంగ విద్యార్థుల భవిత కేంద్రాన్ని నిర్మించడానికి దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఎం.పీ.పీ.ఎస్ స్కూల్ నందు స్థలాన్ని మండల విద్యాధికారి సమ్మయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలోనే భవిత కేంద్రాన్ని నిర్మిస్తామని అందుకు కావాల్సిన పనులు వేగంగా అయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ దుర్గా శ్రీనివాస్, కాంట్రాక్టర్ టి.రమేష్ గౌడ్, హెచ్ఎం నాగేశ్వరరావు, ఐ.ఈ.ఆర్.పి లు సతీష్, రాగిణిలు పాల్గొన్నారు..

## డ్రోన్ వినియోగ రంగంపై అవగాహన కలిగి ఉండాలి

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్

*భద్రాచలం ప్రభాతవార్త :*





మారుతున్న సాంకేతిక పరిస్థితుల్లో భాగంగా డ్రోన్ వినియోగం అన్ని రంగాల్లో విస్తరిస్తున్న పరిస్థితుల్లో, ఆ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ అన్నారు. కళాశాల లైఫ్ సైన్స్ మరియు కంప్యూటర్ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో "డ్రోన్ డ్రోన్ పైలెట్ రంగం ఉపాధి అవకాశాలు" అనే అంశంపై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిమోట్ పైలెట్, ఐవా ఆగ్రో ఇన్నోవేటివ్స్ డైరెక్టర్ ఎం సాయి కిరణ్ రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, పైలెట్ రంగంలో ఉపాధి అవకాశాలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించారు. మానవ ప్రవేశం లేని ప్రాంతాల్లోకి కూడా డ్రోన్లు ప్రవేశించగలుగుతుందని, వ్యవసాయం, పారిశ్రామిక రంగం, నిర్మాణరంగం,ఎంటర్టైన్మెంట్, పబ్లిక్ సేఫ్టీ,జాతీయ విపత్తులు, స్ప్రెయింగ్ కెమికల్స్, సీడ్స్ బ్రాడ్కాస్టింగ్ రంగాల్లో విస్తరించిందని వివరించారు. కళాశాల ఆవరణంలో డ్రోన్ పనితీరును విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి హవీలా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఏ శ్రీను, అకాడమిక్ కోఆర్డినేటర్ హిమజ, అధ్యాపకులు డాక్టర్ రాఘ సుమ, డాక్టర్ నాగ సమీరా, డాక్టర్.కపిలభారతి, డాక్టర్ కిరణ్ కుమార్, సుధాకర్ రావు, ఇతర అధ్యాపకేతర బృందం మరియు భద్రాచలం లోని డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




## ప్రతి పౌరుడు గ్రీన్ భద్రాద్రి సేవలు ఆదర్శంగా తీసుకోవాలి

### - న్యాయమూర్తి శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

*భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ లో గల సరస్వతి శిశుమందిర్ నందు, గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..., ప్రతి ఒక్కరు వారికి ముఖ్యమైన రోజులలో అంటే పుట్టినరోజు, పెళ్లి రోజు తదితర కార్యక్రమాలకు ఒక మొక్క నాటటం, బహుమతిగా ఇవ్వటం అలవాటుగా చేసుకోవాలని, గ్రీన్ భద్రాద్రి సంస్థ నిరంతరాయంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించటం ప్రశంశనీయమని, ప్రతి ఒక్కరు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేసారు. అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ భద్రాచలాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కో.ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు యేగి సూర్యనారాయణ, గ్రీన్ భద్రాద్రి గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, పాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, జీయర్ మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచారి, ఇ.రంగారెడ్డి, రామరాజు, డా జి. శివరామకృష్ణ ప్రసాద్, రమేష్, సౌమ్య, శిశుమందిర్ పర్యవేక్షకురాలు గీత, ప్రియాంక, భాస్కర్, సురేష్, సరస్వతి శిశుమందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఐసిఎస్పి టోర్నమెంట్‌కి ఎంపికైన ఆంజనేయులు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ టోర్నమెంట్ 2025 కు దుమ్ముగూడెం మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆర్లగూడెం లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు శ్యామల శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈనెల 9,10 తేదీలలో హైదరాబాదులో నిర్వహించిన షటిల్ విభాగంలో 120 మంది పాల్గొనగా అందులో శ్రీనివాస్ పాల్గొని ప్రతిభ చాటారు. అంతకుముందు ఈ నెల ఆరవ తేదీన జిల్లాస్థాయిలో 30 మంది పోటీ పడగా అందులో శ్రీనివాస్ మొదటి స్థానంలో నిలిచారు. ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఐటీడీఏ పీవో చేతులమీదుగా ప్రశంసా పత్రం సైతం అందుకున్నారు. దీంతో ఉపాధ్యాయ వృత్తిలోనూ, క్రీడారంగంలోనూ ప్రతిభ చాటుతున్న శ్రీనివాస్ కు ప్రశంసల వర్షం కురుస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కారం సర్వేష్ దొర, గెజిటెడ్ ఉపాధ్యాయులు పీడీలు, పి ఈ టి లు, గిరిజన సంఘ నాయకులు పూనెం నరసింహారావు, మడకం మోతీరు, కుంజ శ్రీనివాసరావు, కారం సోమశేఖర్, కుర్సం లక్ష్మణరావు, బి.కళ్యాణి, హరి తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు 15శాతం బోనస్ చెల్లించాలి...

## - సమస్యల పరిష్కారానికై ఇఫ్టూ ప్రదర్శన, హెడ్ ఆఫీస్ ముందు ధర్నా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎస్ సి సిడబ్ల్యూయు - ఐఎఫ్ టియు) ఆధ్వర్యంలో ఈరోజు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.రాసుద్దిన్ అధ్యక్షత వహించగా ఈ ధర్నా నుద్దేశించి జీఎల్‌బీకేఎస్ జనరల్ సెక్రెటరి జె.సీతారామయ్య, ఎస్‌సీసీడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్నలు మాట్లాడుతూ... సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి లాభాలలో 15 శాతం లాభాల వాటాను బోనసుగా చెల్లించాలని డిమాండు చేశారు. సింగరేణి పరిశ్రమలో 40వేల మంది పెర్మనెంటు కార్మికులు 30 వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. అతి తక్కువ వేతనాలతోకాంట్రాక్టుకార్మికులు విధులు నిర్వహించడం వల్ల సింగరేణికి లాభాలు వస్తున్నాయని వారు వివరించారు.



2013 నుంచి కోల్ ఇండియాలో అమలు చేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో చెల్లించాల్సి ఉండగా సింగరేణి యాజమాన్యం మొండికేస్తున్నదని బీశిది వేతనాలకై సంతకం పెట్టిన రితీదిది। సంఘాలు,సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు నోరు మేదపటం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులను నమ్మించేందుకు గెలిచిన సంఘాలు వేతనాలు పెంచుతామని మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని అన్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు సిఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, సింగరేణి వ్యాప్తంగా 213 మంది సులభ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్, బోనస్ చట్టాలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు డి.బ్రహ్మానందం,రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వర్ రావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యన్.సంజీవ్, ఉపాధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు, రాష్ట్ర నాయకులు యాదగిరి, కృష్ణవేణి,బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, ఆజర్ల అంజయ్య, కృష్ణ, నరసింహ, వెంకన్న శ్రీనివాసు, రాజు, సదానందం, రాజేశ్వరి,జోరు నరేష్, బొడ్డు దేవేందర్‌లు నాయకత్వం వహించగా సింగరేణి 11 ఏరియాలకు చెందిన 200 మంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సొంతింటి పథకం అమలు చేయాలని బ్యాలెట్ ఓటింగ్ విజయవంతం..

## - స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికులు

రుద్రంపూర్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా సిఐటియు నిర్వహిస్తున్న సొంత ఇంటి పథకం అమలు కోసం బ్యాలెట్ ఓటింగ్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని సింగరేణి కాలరేస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈరోజు పివికే గనిలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ లో సింగరేణి బొగ్గు బావుల వద్ద ,అధికారుల కార్యాలయాల వద్ద గని కార్మికులు పాల్గొని అధిక అధిక సంఖ్యలో కార్మికులు అధికారులు పాల్గొన్నారన్నారు. యాజమాన్యం నిరంకుశంగా ఈ



కార్యక్రమం అమలు జరగకుండా ఉండడానికి క్రింద సాయి అధికారులకు గేటు బయటనే నిర్వహించాలని ఎన్ని ఆంక్షలు విధించి ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్మికులు దీనిని పూర్తిగా విస్మరిస్తూ ఓటింగ్లో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు , సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సొంతింటి పథకం అమలు చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం కూడా చిత్త శుద్ధితో వ్యవహరించలేదని దీనికి నిదర్శంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలలో ఉన్న కార్యకర్తలు ఓటింగ్లో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల అభిప్రాయాన్ని మరో మారు సింగరేణి యాజమాన్యం దృష్టికి ప్రజా ప్రతినిధులకు ఈ ఓటింగ్ ద్వారా కార్మికులు ఏమి కోరుకుంటున్నారో వారి అభిప్రాయాన్ని ఈనెల 15వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఫలితాన్ని బహిరంగ పరుస్తామని ఆయన అన్నారు. అన్నారు. కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో బ్యాలెట్ ఓటింగ్ విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై వెంకటేశ్వరరావు, ఎలగొండ శ్రీరామమూర్తి, గడల నరసింహారావు, లిక్కి బాలరాజు,భూక్యా రమేష్, కార్తిక్ , సంపత్, బాలరాజు, నందిపాటి రమేష్ , పి.వి. లక్ష్మీనారాయణ, , ఆనందరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా బాబుక్యాంప్ కొత్తగూడెంలో ఉన్న భవిత సెంటర్‌లో మూగ,చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతు... వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా






చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరంను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయం తో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ . ఎన్. టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో జయలక్ష్మి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తెలంగాణా సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం

## - ఈనెల 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం

## - సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా సుజాతనగర్ మండలం, నాయకులగూడెంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అమరుడు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అయన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని, పేద రైతుల భూదాస్య నిర్మూలన, జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో వేలాది మంది రైతులు, కూలీలు, గిరిజనులు చేతిలో తుపాకీ, తాటి కోడలి, విల్లు, బాణాలు పట్టుకుని జమీందారుల దోపిడీకి ఎదిరించారని గుర్తుచేశారు. ఈ పోరాటం వల్లే వేలాది ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, పల్లెల్లో గణనీయమైన సామాజిక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. రావి నారాయణరెడ్డి, మగ్దూం మొహియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి మహనీయ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను, స్మారక కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలకు అది శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పోరాట నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలిచే విధంగా వివిధ ప్రభుత్వ పథకాలకు నామకరణం చేయాలని, పాఠ్యముషాల్లో చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరారు. నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని బీజేపీ, ఎంఐఎం పరస్పరం పబ్బంగడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్షయాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా 22 కేంద్రాల్లో వారోత్సవాలు ప్రారంభమయ్యాయని, 17న జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున విలీన దినోత్సవాన్ని జరుపుతామన్నారు. మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వి పద్మజ, కె రత్నకుమారి, జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, అజిత్, ఎస్ విజయలక్ష్మి, నాయకులు యూసుఫ్, బోయిన విజయవకుమార్, సత్యనారాయణ చారి, గుత్తుల శ్రీనివాస్, మిరియాల రాము, మూడ్ గణేష్, దండు నాగేశ్వర్ రావు, కోమారి కృష్ణ, ఈర్ల రమేష్, తాళ్లూరి ధర్మారావు, బాలు రామయ్య, మెదిని లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




# నీటిలో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్‌నీ మార్చిన విద్యుత్ అధికారులు..

**- శభాష్ అంటూ అభినందించిన ఉన్నత స్థాయి అధికారులు**

చంద్రుగొండ ప్రభాతవార్త :









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ అధికారులు విధి నిర్వహణలో నిండుకుండల నిండిన మద్దుకూరు ప్రాజెక్ట్ లో ఉన్న విద్యుత్ పోల్ పై ఉన్న ఇన్సులేటర్ను ఈదుకుంటూ వెళ్లి మరమ్మత్తులు చేపట్టి మండల ప్రజలకు ఇళ్లల్లో వెలుగులు నింపే అందుకు వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా 10 అడుగుల లోతు పైగా నీటిలో ఈదుకుంటూ వెళ్లి ఇన్సులేటర్ ను మార్చిన మండల స్థాయి విద్యుత్ అధికారులను ఉన్నతా స్థాయి అధికారులు ఏఈ, ఏడి, ఎస్సి మరికొందరు వారిని అభినందించినారు వివరాల్లోనికి వెళ్తే చంద్రుగొండ మండలం మద్దుకూరు 33 కెవి లైన్ లో బుధవారం అర్ధరాత్రి ఉరుములు పిడుగుల తో కురిసిన భారీ వర్షానికి మద్దుకూరూ ప్రాజెక్ట్ మధ్యలో విద్యుత్ స్తంభంపై ఉన్న ఇన్సులేటర్ కాలిపోయి మద్దుకూరు సబ్ స్టేషన్ నుండి చంద్రుగొండ సబ్ స్టేషన్ కి స్టాండ్ బై లైన్ కావడంతో గురువారం ఉదయాన్నే సబ్ ఇంజనీర్ నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో లైన్ ఇన్స్పెక్టర్ తులస య్య లైన్మెన్ సతీష్, ఎఎల్ఎం జీవన్, మరియు వెల్పర్ ప్రసాద్, తన్వీర్, తో ప్రాజెక్టు వద్దకు వెళ్లి పనులను ప్రారంభించారు. కళ్ళ ముందు కాలిపోయిన ఇన్సులేటర్ కనిపిస్తుంటే....... మరో ప్రక్క నిండుకుండల నీరు కనిపిస్తున్న ....... సరే 10 అడుగుల లోతు నీటిలో కూడా ఈదుకుంటూ వెళ్లి స్తంభం పైన ఉన్న ఇన్సులేటర్ను మారుస్తున్న పనులను అక్కడే ఉన్న కొందరు తమ సెల్ ఫోన్లో ఈదుకుంటూ వెళ్తున్న దృశ్యాలను వీడియోలు చిత్రీకరించి ఉన్నత స్థాయి అధికారులకు షేర్ చేయడంతో శభాష్ అంటూ ఉన్నత స్థాయి అధికారులు అభినందించినారు దీంతో సోషల్ మీడియాలో ను అవే వీడియోలు పోస్ట్ చేయడంతో హౌరా విద్యుత్ అధికారులారా అంటూ నేటిజన్లు పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపులో చెక్కర్లు కొడుతున్నాయి మండలంలో ఏఈ నరసింహారావు సిబ్బందితో.... అధికారి లా.... కాకుండా వారిలో ఒకరి లా.... ఉంటూ మండలంలో ఏ సమస్య వచ్చిన దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించేలా తన సిబ్బందిని సిద్ధం చేసుకున్నారు అందుకు ఉదాహరణ ఈనెల మూడో తారీఖున మండలములో జరిగిన సీఎం పర్యటన లో భాగంగా ఏర్పా ట్లులో జోరు వానలో సైతం తమ సిబ్బందితో పనులు చేయించి అన్ని శాఖల కంటే ముందే పనులు పూర్తి చేయించిన ఏ ఈ నరసింహా రావు ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా మీడియా సాక్షిగా సీఎం ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి 100 పనులు పూర్తి అయినాయి అంటే అది ఒక్క విద్యుత్ శాఖ అని వారిని అభినందించి నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మండలంలోని రైతులు తమ విద్యుత్ మోటార్ల వద్ద విద్యుత్ సమస్యల ఏదైనా ఉంటే విద్యుత్ శాఖ ని సంప్రదించాలి కానీ మీరే మరమ్మతులు చేసి ప్రాణాలు మీదికి తెచ్చుకోవద్దని తెలిపారు. రైతులకు మరియు మండల ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు ఎప్పుడు అందుబాటులోనే ఉంటామని తెలిపారు.

## వేగంగా స్పందించిన కొల్లి ఫౌండేషన్

**- గంట వ్యవధిలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం**

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:





మండలంలోని చాతకొండ పంచాయతీ పరిధిలో వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి తక్షణమే స్పందించారు. ఆమె 36 వాట్స్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. పాల్వంచ నుండి కొత్తగూడెం వెళ్తున్న సందర్భంలో దర్గా దగ్గర కలిసిన గ్రామస్తులు రేగళ్ల తరహాలోనే తమ గ్రామంలో కూడా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి మహిళలకు, యువతులకు టైలరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇదే సమయంలో వీధి దీపాల సమస్య గురించి గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి వివరించగా, వెంటనే స్పందించిన కల్పనా చౌదరి 10 వీధి దీపాలను (36 వాట్స్) కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్ ద్వారా సెక్రటరీకి అందజేశారు. గ్రామాభివృద్ధి, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని కల్పనా చౌదరి హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి వీధిదీపాలు అందించినందుకు పంచాయతీ సెక్రటరీతో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛ పక్షం జిల్లా కార్యశాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన స్వచ్ఛ పక్షం జిల్లా కార్యశాల పాల్వంచ పట్టణంలో కేఎల్ఆర్ ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... స్వచ్ఛ సేవ జిల్లా కన్వీనర్ పసుమర్తి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కార్యశాల మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన పురస్కరించుకొని పలు కార్యక్రమాలను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించాలని మండల అధ్యక్షులకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది, ఈ నెల 17 నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది ముఖ్యంగా ఈ కార్యక్రమాలలో మహిళలను, యువకులను, విద్యార్థులను మరియు మేధావులను పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. అంత్యోదయ సిద్ధాంతంతో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ ప్రజలకు సేవ చేయడంలో ఎంతటి వరకైనా పోరాడుతుందని కార్యకర్తలే పార్టీకి బలమని ఇది కార్యకర్తల పార్టీ అని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వార్డు మెంబర్ దగ్గర నుండి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు అన్ని స్థానాలలో పోటీ చేసి కార్యకర్తలకు అండగా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. ముఖ్యంగా స్వచ్ఛ పక్షం లో భాగంగా, రక్తదాన శిబిరాలు, పిల్లలకు వ్యాసరచన పోటీలు, యువకులకు మారథాన్ పరుగు, మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు యాపా సీతయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలం కార్యకర్తలే అని ప్రతి కార్యకర్త పార్టీకి ముఖ్యమైన ని ఎట్టి పరిస్థితుల్లో కార్యకర్తలు అందరిని ప్రజాప్రతినిధులుగా ఎక్కువ మందిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి గెలిపించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కేవీ రంగా కిరణ్, రాష్ట్ర నాయకులు కుంజా ధర్మారావు, స్వచ్ఛ సేవ కన్వీనర్ సతీష్ కుమార్, కో కన్వీనర్ గొడుగుశ్రీధర్ యాదవ్, కృష్ణ, మహిళా నాయకులు గంగాదేవి మరియు మండల అధ్యక్షులు రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వెదురు, మునగ, చేపలపెంపకంపై అవగాహన

ములకలపల్లి, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :



వెదురు, మునగ మొక్కల పెంపకంతో పాటు చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్, డీఆర్డీఏ పీడీ విద్యాచందన అన్నారు. గురువారం మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీలో పర్యటించిన ఆమె గ్రామంలో ఈజీఎస్ + ఆధ్వర్యంలో వెదురు మొక్కలను నాటారు. అనంతరం మునగ మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల సమాఖ్య కార్యాలయం ఆవరణలో వెదురు మొక్కలు వేసుకునే రైతులు, మహిళా సమాఖ్య గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించారు. వెదురు, మునగ మొక్కలు నాటడంతో పాటు రైతులు చేపల పెంపకంపై దృష్టి సారించాలని తద్వారా అదనపు ఆదాయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం సమ్మక్క, ఎంపీడీవో రామారావు, ఈజీఎస్ ఏపీఎం రామ్కుమార్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అసంతృప్తితో ఉన్నారు..

**- బిజెపి పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు రమేష్**

**- యూరియా సరఫరాలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని విమర్శ**

**- ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతులు ఘోషించక తప్పట్లేదు**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 11(ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత...వ్యవసాయ రంగంపై తీవ్రంగా ప్రభావితం కానోందని. భారతీయ జనతా పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు జుబ్బూరు రమేష్ పేర్కొన్నారు. రైతులు యూరియా కోసం అన్యథాశరణంగాని స్థితిలో వ్యవసాయ పరపతి సంఘాల కార్యాలయాల వద్ద తెల్లవారుజాము నుండే క్యూలైన్లో నిలబడి. కళ్ళు చిమ్మరిల్లేలా వేచి చూసి రైతులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలు ఏర్పడినా గాని. ఒకటి, రెండు బస్తాలతో అరకొరగానే యూరియా అందుతోందన్నారు. యూరియా కొరత లేదని. ఏతలు పలికే నాయకులు. పంటలకు సరిపడినంత యూరియాను రైతులకు ఎందుకు అందించలేకపోతున్నారని. నాయకులపై మండిపడ్డారు. యూరియా సమస్యతో రైతులు తీవ్రంగా బాధించబడుతున్నరని. యూరియా సరఫరాలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని విమర్శించారు. అల్లుడు వచ్చేదాకా అమావాస్య ఆగదన్నట్లు. వరి పంటకు సకాలంలో సరిపడినంత యూరియాను అందించలేకపోతే పంటకాలం దాటిపోయి. ధాన్యం దిగుబడి తగ్గి. ఆహార సంక్షోభంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింటోందని విశ్లేషించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతులు ఘోషించక తప్పట్లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సర్కారుపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని. రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పి తీరుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తే. ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతామని హితవు పలికారు.

## మహుత్తర పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల**

బోనకల్, ప్రభాతవార్త :



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోత్తర పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని చిరునోముల గ్రామం లో తామ్రపత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య స్థూపానికి పూలమాలలు వేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను గురవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో, నిజాం పాలనలో జరగుతున్న దోపిడి, పీడన వెట్టిచాకిరి, దొరలు, జమ్మీందారులు, జాగీర్దారులకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో కమ్యూనిస్ట్ యోధులు అనేక త్యాగాలు చేసి ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. అటువంటి గొప్ప వ్యక్తుల్లో రావెళ్ల జానకీరామయ్య ఒకరని కొనియాడారు. గోవిందాపురం(ఎల్) లో రజాకార్లు ఒకే చీతి పై ఏడుగురిని నిప్పంటించి చంపారని, చిరునోముల, బ్రాహ్మణపల్లి, ముష్టికుంట్ల, ఆళ్లపాడు అనేక గ్రామాల నుంచి ఎందరో యోధులు సాయుధ పోర్నాటలో అన్నారు. మండలంలోని ప్రతి గ్రామం ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా 10 ఎకరాల భూమిని పేదలకు పంచారని, 3 వేల గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయని, వెట్టిచాకిరి రద్దు చేయబడిందని, జమిందారులను గ్రామాల నుండి తరిమికొట్టారన్నారు. సాయుధ పోర్నాటలో ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను సైతం అర్పించి తెలంగాణకు నిజాం పాలన నుండి విముక్తి కల్పించారని, వారి త్యాగాలను యువతకు తెలిజేసేందుకు ప్రతి సంవత్సరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు తూము రోషన్ కుమార్, బోళ్ళ ప్రసాదరావు, ముష్టికుంట్ల శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- బోనకల్ మెడికల్ ఆఫీసర్**

**- మండలంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో ప్రజలకు అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది**

బోనకల్, ప్రభాతవార్త:




మండలంలోని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం మండల పరిధిలోని బోనకల్ ఎస్టీ కాలనీలో రావినూతల, జానకీపురం లక్ష్మీపురం, రాపల్లి, కలకో ట ముష్టికుంట్ల, గ్రామాలలో గురువారం హెల్త్ క్యాంపు, ఎన్ సి డి క్యాంపు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఈ క్యాంపు నిర్వహించి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఎన్సీడీ క్యాంపు నిర్వహించి బీపీ షుగర్ మందులు పంపిణీ చేయడం చేశారు. ఈ క్యాంపులో ఫీవర్ కేసు లకు డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఆరోగ్య భద్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది డాక్టర్ ప్రియాంక, డాక్టర్ కావ్య, డాక్టర్ రవళి, స్వర్ణమార్త, శోభారాణి, ఏ.సాయి లక్ష్మి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



దేశంలో రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వేగంగా విస్తరిస్తున్న కార్పొరేట్ రంగానికి వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కి మనమిచ్చే నిజమైన నివాళి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. గురువారం స్థానిక చందర్రావు భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వర్గ పోరాటాలను కొనసాగించడం ద్వారా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమిని ఏర్పాటు చేయటంలో సీతారాం ఏచూరి కీలకపాత్ర పోషించారని తద్వారా ఒంటెద్దు పోకడలకు పోతున్న బిజెపిని గత పార్లమెంటు ఎన్నికల్లో కొంత మేరకు నివారించగలిగామని గుర్తు చేశారు. గత రెండు నెలల నుంచి పార్టీ తీసుకున్న మాసలైన్ కార్యక్రమంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళగలిగామని మాస్ లైన్ లో వచ్చిన సమస్యలపై వార్డు కమిటీల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి విజయాలు సాధించడం అభినందనీయమని మచ్చ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, బండారు శరత్ బాబు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, నకరికంటి నాగరాజు, జీవనజ్యోతి, ధనకొండ రాఘవయ్య, కుంజా శ్రీను, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

**- కోటేశ్వరరావు మృతికి కొత్వాల సంతాపం**

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో మున్సిపాలిటీ ఉద్యోగి చావా రవి తల్లి దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ మేనేజర్ లిజు సత్యనారాయణ, మున్సిపల్ డీఈ మురళి, తదితరులు పాల్గొన్నారు. కేటీపీఎస్ ఆర్టిజన్ కార్మికుడు, పాత పాల్వంచ నివాసి గొట్టిముక్కల కోటేశ్వరరావు మరణించగా, కొత్వాల వెళ్లి, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి, సంతాపం తెలిపారు. కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి, పాల్వంచ రజక వీధి నివాసి ఎస్‌వీహెచ్ ప్రకాశరావు మరణించారు. గురువారం ఆయన వర్ధంతి సందర్భంగా కొత్వాల పాల్గొని, నివాళులు, సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా, సందు ప్రభాకర్, డిష్ నాగేశ్వరరావు, ఆటో మల్లికార్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఎస్ ఆధ్వర్యంలో నేడు కార్మికశ్రప్రజాందోళన

**- హెడ్డాఫీస్ ఎదుట జరిగే దర్నాను జయప్రదం చేయండి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

కోలిండియా, సింగరేణి, నైవేలీ బొగ్గు కంపెనీలను కాపాడాలని, బొగ్గు ఉత్పత్తిలో కనీసం 50 శాతం వరకు కంపెనీ రెగ్యులర్ ఉద్యోగుల ద్వారా జరిగేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఏబీకేఎంఎస్ - బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి మాధవనాయక్ డిమాండ్ చేశారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో జూలై 23 నుంచి ఈ నెల 12వ తేదీ వరకు కార్మిక, ప్రజాందోళన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా శుక్రవారం హెడ్డాఫీస్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, ఉచిత వైద్య సేవలు, ఉచిత వసతి, క్వార్టర్లు, సీఎంపీఎఫన ఖాతాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.43,730 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో యాదగిరి సత్తయ్య, అప్పాని శ్రీనివాస్, యతిపతి సారంగపాణి పాల్గొన్నారు.




## యూరియా అంధక అల్లాడుతున్న ఆళ్లపాడు రైతులు

బోనకల్, ప్రభాతవార్త :



రావినూతల సహకార సంఘం పరిధిలోగల ఆలపాడు గ్రామ రైతులకు. యూరియా అందటం లేదని ఆరోపిస్తున్నారు ప్రధానంగా అధిక మొత్తంలో ఓరి పత్తి సాగుచేసిన రైతులు యూరియా కోసం గత నెల రోజులుగా ఎదురుచూస్తున్నారు గత సంవత్సరం కూడా రైతులు రావినూతల సహకార సంఘం సీఈఓ నిర్వాకంతో ఆందోళన చేయాల్సి వచ్చింది ప్రస్తుతం వచ్చిన యూరియాను పక్కదారి పట్టిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు యూరియా కోసం పది కిలోమీటర్ల దూరం గల రావినూతలకు తెల్లవారుజామునే వెళ్లి పడి కాపులు పడగల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొంతమంది రైతులు యూరియా సమాచారం కోసం ఫోన్ చేసిన సీఈఓ కనీసం సమాధానం చెప్పడం లేదని కాంగ్రెస్ మండల నాయకుడు పారా యంకటమోహన్రావు ఆరోపించారు దామాషా ప్రకారం తమ గ్రామానికి రావలసిన వాటాను తమకు కేటాయించాలని ఆళ్లపాడు రైతులు డిమాండ్ చేస్తున్నారు సీఈఓ రాంబాబు ఆళ్లపాడు డైరెక్టర్లకు రైతులకు యూరియా వచ్చిన విషయం సమాచారం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు సీఈఓ వ్యవహార శైలి పై డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ను కలిసి ఫిర్యాదు చేయాలని ఆడవాడ రైతులకు సక్రమంగా యూరియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావినూతల సహకార సంఘం డైరెక్టర్ తోటకూర వెంకటేశ్వరరావు మరో డైరెక్టర్ చినకేసి పెద్ద వెంకయ్య రైతులు కాలసాని నాగేశ్వరరావు షేక్ మస్తాన్ అల్లిక లక్ష్మీనారాయణ మల్లాది లింగయ్య తెలిపారు.

## తెలంగాణ సాయధపోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి..

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**

బోనకల్, ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఈ నెల 11 నుంచి 16 వ తేదీ వరకు మండలంలో నిర్వహించనున్నాం. ఈ కార్యక్రమాలలో జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు. ఆయా బాధ్యులు వీటిని జయప్రదంగా నిర్వహించడానికి తగు కృషి చేయగలరని కోరుతున్నా్ను. ఈ నెల 11న చిరునోముల గ్రామంలో తామ్ర పత్ర గ్రహీత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య స్థూపం వద్ద సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రారంభం చేయనున్నారు. ఈ నెల 12న మోటమర్రి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మరీదు హన్మంతు స్థూపం వద్ద 13న గోవిందాపురం(ఎల్) గ్రామంలో తెలంగాణ సాయుధపోరాట యోధుల స్థూపం వద్ద, ఈ నెల 14న రాపల్లిలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లమల సత్యనారాయణ స్థూపం వద్ద, ఈ నెల 15న ఆళ్లపాడు తెలంగాణ సాయుధ పోరాట యోధులు బుంగ వీరయ్య స్థూపం వద్ద, ఈ నెల 16న బ్రాహ్మణపల్లి మృత వీరుల స్థూపం వద్ద మండల స్థాయి ముగింపును నిర్వహించనున్నా్ను. ఈ వారోత్సవాల సభల్లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఎనుగు గాంధీ, ఐజెయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు బత్తినేని నీరజ, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులపై పంచాయతీ కార్యదర్శి పంజా..!!

- కావాలని జులుం చూపిస్తున్న సెక్రటరీ
- అధికార బలం ఉంటే కన్నెత్తి చూడని వైనం..!!
- బక్కజీవులపై జులుం ప్రదర్శిస్తున్న ఉద్యోగి
- ప్రభుత్వం చేయూత ఇస్తున్నా.. పట్టించుకోరా..?
- నాయకన్ గూడెం సెక్రటరీ తీరుపై సర్వత్రా విమర్శలు
- న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితురాలు

కూసుమంచి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులపై వ్యవహరిస్తున్న తీరు రోజుకొక్కటి బయటి కొస్తున్నాయి. ఇటీవల కాలంలో గ్రామంలో అనుమతి లేకుండా నిర్మితమవుతున్న ఓ కళ్యాణమండపం వ్యవహారంలో నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్న పంచాయతీ కార్యదర్శి దామోదర్ అటువైపు కన్నెత్తికూడా చూడకపోవడంతో సదరు కళ్యాణ మండపం నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. అయినా ఏ నాడూ కూడా సదరు నిర్మాణం అనుమతులు లేకుండా చేపట్టవద్దని పనులు నిలిపి వేసిన దాఖలాలు లేవు. ఇంకా విడ్డూరం ఏమిటంటే సదరు కళ్యాణమండపం యజమానికి నోటీసు జారీ చేసే నాటికే నిర్మాణం 80శాతం పూర్తికావడం ఇక్కడ కొసమెరుపు. కావాలనే పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టే కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.



### - సామాన్యులపై జులుం చూపిస్తున్న వైనం..

ఆదే గ్రామంలో ముప్పై సంవత్సరాలుగా మత్స్యకార కుటుంబానికి చెందిన దాసరి దుర్గారావు, రమాదేవి చేపల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వారి సొంత ఇంటిలో ఈ చేపల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుని జీవనం సాగిస్తుంటే మత్స్యకారులైన దుర్గారావు, రమాదేవిలకు ఇదే పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసి వారి ఇంటికి పదేపదే సిబ్బందితో వెళ్లి"మీరు చేపల వ్యాపారం చేయవద్దు..ఇక్కడ నుంచి మొత్తం ఖాళీ చేయాలి..రేపటి లోగా ఖాళీ చేయకుంటే పంచాయతీ ట్రాక్టర్ తీసుకుని వచ్చి మొత్తం డబ్బాలు పగలకొట్టి, ట్రక్కులో వేసుకుని పోతామని హెచ్చరించడం వెనుక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ఎవరికి కొమ్ము కాస్తుండో.. ఎవరిపై దర్పం చూపిస్తుండో అర్థమవుతుంది.

### - దేవుడు వరం ఇచ్చినా.. కరుణించనట్లుగా..

తెలంగాణ ప్రభుత్వం చేతిపనులను ప్రోత్సహిస్తూ, మత్స్యకారుల అభ్యున్నతి కోసం చేపపిల్లలు పంపిణీ చేసి వారు వ్యాపారం రంగంలో రాణించి ఆర్థిక పరిపుష్టి సాధించాలని చేయూతనిస్తుంటే..అది ఎరుగని పంచాయతీ కార్యదర్శి మాత్రం అందుకు భిన్నంగా మత్స్యకారుల కుటుంబాన్ని మానసికంగా వేధిస్తూ, నానా ఇబ్బందులకు గురిచేస్తుండడం బాధాకరం. ఇదే పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా కళ్యాణమంటపం నిర్మిస్తుంటే కనీసం కన్నెత్తి చూడకుండా నిర్మాణం పూర్తయిన దాకా చూస్తుండిపోవడం వెనుక ఆంతర్యమేందో..?ననే విమర్శలు వినిపిస్తున్నాయి.

### - అధికారులు చర్యలు తీసుకోవాలి..



తాము గ్రామంలో ఎవరికీ ఇబ్బంది లేకుండా వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, తమ ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేదని సదరు మత్స్యకారుని భార్య రమాదేవి అధికారులను వేడుకుంటుంది. తమను పంచాయతీ కార్యదర్శి కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, జిల్లా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని రోధిస్తూ వేడుకుంటుంది.

### - ఎంపీడీవో రాంచందర్రావు వివరణ..



ఇదే విషయంపై పంచాయతీ కార్యదర్శి దామోదర్ ను వివరణ కోసం ఫోన్ చేయగా ఆయన ఫోన్ ఎత్తలేదు. ఎంపీడీవో రాంచందర్రావును ఫోన్ ద్వారా వివరణ కోరగా మత్స్యకార కుటుంబంపై గ్రామస్తులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో కార్యదర్శి అలా వ్యవహరించారని, మరి అనుమతులు లేని కళ్యాణ మంటపం విషయంలో నోటీసులు ఇచ్చి, వదిలేశారెందుకు అని అడుగగా సదరు యజమానితో కూడా అనుమతులకు ప్రభుత్వానికి చెల్లించాల్సిన చెలాన్లు, కట్టిస్తామని తెలిపారు.

# రోగులకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచాలి

- గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించాలి
- సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు.తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేలిన పరిషత్ ఓటర్ల లెక్క...

- మొత్తం 6,69,048మందిఓటర్లు
- తుది జాబితా వెల్లడించిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 1,271 పోలింగ్ కేంద్రాలు సిద్ధం

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:

ఎట్టకేలకు పరిషత్ ఓటర్ల లెక్క కొలిక్కి వచ్చింది. మొత్తం ఓటర్లతో పాటు పురుషులు, మహిళలు, ఇతరులు ఎంత మంది ఉన్నారనే లెక్క తేలింది. దీంతో జిల్లాలో జిల్లా, మండల పరిషత్ ఓట్ల ప్రక్రియలో ఒక అడుగు పడినట్లైంది. జిల్లాలోని 471 పంచాయతీలకు గాను మొత్తం 6,69,048 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 3,25,045 మంది, మహిళలు 3,43,979 మంది, ఇతరులు 24 మంది ఉన్నారు. ఈ మేరకు తాజాగా జిల్లా పరిషత్ అధికారులు ఈ ఓటర్ల వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 2న జిల్లా లోని 471 గ్రామ పంచాయతీలు, 4,168 వార్డులకు సంబంధించిన ఓటర్ల తుది జాబితా సిద్ధం చేశారు. ఆ ప్రకారమే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటర్ల జాబితాపై అధికారులు కసరత్తు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రచురించిన జాబితా కంటే ప్రస్తుత జాబితాతో పోల్చుకుంటే స్థానికంగా లేని వారు, ఇతర ప్రాంతాలకు బదిలీలు అయిన వారు ఇలా మొత్తం 12,126 మంది ఓటర్లు తగ్గారు. జిల్లాలోని 233ఎంపీటీసీ స్థానాలు, 22 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనుండటంతో ఈ మేరకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.



జిల్లా వ్యాప్తంగా 1,271 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రాదేశిక ఎన్నికలను జిల్లాలో రెండు విడతలుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని 22 మండలాలకు తొలుత 12 మండలాలు, తర్వాత 10 మండలాలకు పోలింగ్ జరగనుంది.

రాష్ట్ర ప్రభుత్వం తొలుత జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుండగా, ఇప్పటికే ఆర్‌వోలు, ఏఆర్ వోలకు తొలి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు గతేడాది ఆగస్టు మొదటి వారంలో ముగియటంతో ప్రత్యేకాధికారులను నియమించారు. మండల ప్రజా పరిషత్ పాలనను జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు, జిల్లా పరిషత్ను కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌ను ప్రత్యేక అధికారులుగా పర్యవేక్షిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటికీ అది ఇంకా కార్యరూపం దాల్చకపోవడంతో పరిషత్ ఎన్నికలు కొంత ఆలస్యమవుతాయనే ప్రచారం జరుగుతోంది. దసరా తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉందనిజెడ్పీలో తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తున్న అధికారులుతెలుస్తోంది. 6 నుంచి 8 వరకు అభ్యంతరాలు, వినతులను స్వీకరించారు, 8న మండల, జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 9న అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం ఆనంతరం జెడ్పీ అధికారులు తాజాగా తుది ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించారు.

### - ఆశావహుల ఎదురుచూపులు...

జిల్లాపరిషత్, మండల పరిషత్ ఓటర్ల లెక్క తేలడంతో పాటు ఎన్నికలకు సంబందించి అధికారులు కసరత్తును ప్రారంభించడంతో ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో పోటీ చేసి పాలన కొనసాగించిన వారు మరలా తమ స్థానాలను సుస్థిరం చేసుకునేందుకు ఇప్పటికే బడా నాయకుల మెప్పు కోసం ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా, మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు అధికారులు దాదాపు ఏర్పాట్లు పూర్తి చేయడంతో ఎలాగైనా ఈ సారి కూడా పోటీ చేసేందుకు మాజీలు ప్రయత్నిస్తుండగా, తాజాగా తమకు కూడా ఒక్క అవకాశం ఇవ్వాలంటూ పలువురు తమ అనుచరులతో పార్టీ ప్రతినిధులను కలుస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అయితే గతంలో వేరే పార్టీలో ఉండి గెలిచిన వారు, ఈ సారి అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతూ ఎక్కువ మంది అదికార పార్టీ నుంచి బరిలో ఉంటే ఖచ్చితంగా గెలుస్తామనే నమ్మకంతో అధికార పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. అయితే ఇప్పుడు ఓట్లు ఉన్నందున చాలా మంది పార్టీలోకి వస్తుంటే ఎప్పటి నుంచే పార్టీ పటిష్టత కోసం పాటుపడిన వారు తమకు ఎలాగైనా సీట్లు ఇవ్వాలని, తమకు కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పరిషత్ ఎన్నికల శంఖారావం పూరించడంతో పాటు తేదీలు కూడా ఖరారు చేస్తే అసలైన అభ్యర్థులు, బరిలో ఉండే వారెవరో లెక్క తేలనుందని పలువురు చర్చించుకుంటున్నారు.

| మండలం | పురుమలు | మహిళలు | ఇతరులు |
|---|---|---|---|
| దుమ్ముగూడెం | 17,370 | 19,389 | 3 |
| గుండాల | 6,629 | 6,701 | 0 |
| ఆళ్లపల్లి | 4.641 | 4,673 | 0 |
| జూలూరుపాడు | 13,681 | 14,303 | 1 |
| అన్నపురెడ్డిపల్లి | 8,363 | 8,569 | 0 |
| కరకగూడెం | 6,393 | 6,476 | 0 |
| అశ్వాపురం | 16,069 | 17.278 | 0 |
| లక్ష్మీదేవిపల్లి | 15,845 | 16.725 | 1 |
| అశ్వారావుపేట | 14.927 | 15,770 | 2 |
| మణుగూరు | 17.924 | 18,556 | 0 |
| భద్రాచలం | 19,624 | 21,136 | 1 |
| ములకలపల్లి | 13,887 | 14,493 | 0 |
| బూర్గంపాడు | 24.676 | 25,673 | 2 |
| పాల్వంచ | 13.972 | 14.947 | 2 |
| చంద్రుగొండ | 11,640 | 12.214 | 1 |
| పినపాక | 13,227 | 14,122 | 1 |
| చర్ల | 15,686 | 16,963 | 4 |
| సుజాతనగర్ | 7,109 | 7.311 | 1 |
| చుంచుపల్లి | 18.743 | 19,814 | 5 |
| టేకులపల్లి | 20.677 | 21,391 | 0 |
| దమ్మపేట | 21.288 | 23,255 | 0 |
| ఇల్లెందు | 22.674 | 24.220 | 0 |

## ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆకస్మిక తనిఖీలు

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



మెయిన్ రోడ్లు, వాటి పక్కన ఉన్న డ్రైన్లు శుభ్రపరిచే పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్నది ప్రత్యక్షంగా పరిశీలించేందుకు మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య గురువారం 46 ,54 ,55 డివిజన్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగాస్థానిక ప్రజలతో మాట్లాడి, ప్రతిరోజూ ఆటో/ట్రాక్టర్ వారి ఇంటి దగ్గరికి వస్తుందా లేదా, కాలువలు శుభ్రం జరుగుతున్నాయా అని ప్రజలతో కమిషనర్ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అలాగే వర్కర్ల వద్దకు వెళ్లి వారి రోజువారీ హాజరు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఏ పనులు నిర్వహిస్తున్నారు అనే వివరాలను పరిశీలించారు. అనంతరం ఆయా డివిజన్ల అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, హాజరైన సిబ్బంది వివరాలు పరిశీలించారు.సానిటరీ సూపర్వైజర్‌లతో మాట్లాడి, ఆటోలు మరియు ట్రాక్టర్లు రోజూ ఎక్కడ పనిచేస్తున్నాయి, ఎన్ని వాహనాలు అందుబాటులో ఉన్నాయి, పనికి రాని వాహనాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం 5:30 గంటలకు వాహనాలు తప్పనిసరిగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ఆ పనులపై సానిటరీ సూపర్వైజర్ నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు."ప్రతిరోజూ డిప్యూటీ కమిషనర్ మరియు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కనీసం 15 డివిజన్లలో తప్పనిసరిగా విజిట్ చేసి, శానిటేషన్ పనులపై రిపోర్ట్ అందించాలి ఆదేశించారు. అన్ని డివిజన్లలో శానిటేషన్ పకడ్బందీగా జరుగడానికి కఠిన చర్యలు తీసుకుంటాను అని , నేను స్వయంగా ప్రతిరోజూ రాండమ్‌గా కొన్ని డివిజన్లను ముందస్తు సమాచారం ఇవ్వకుండా పర్యటిస్తాను ఎక్కడైనా లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, సూపర్వైజర్ సాంబయ్య, శానిటేషన్ ఎస్సైలు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి**

**- సాచురేషన్ పద్దతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన**

**- జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**

జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూజిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్దతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు.ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హాస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇ లు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిసీలకు రిజర్వేషన్ పట్ల హర్షం : శక్తి రంగారావు

**కార్పొరేషన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

బిసీ 42 రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆమోదం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు గురువారం ఒక ప్రకటనలు హర్షం వ్యక్తం చేసారు..స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్ అమలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రానున్న కాలంలో బిసీ లందరు ఐక్యంగా వుండి ఈ రిజర్వేషన్ లను వుపయోగించుకోవాలని కోరారు..

## చిమ్మపూడి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం


**రఘునాథపాలెం సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**



గత పది సంవత్సరాలుగా నిరీక్షించి ప్రజా ప్రభుత్వం లో పేదోడి సొంతింటి కల సహకారం అవుతున్న వేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు చిమ్మపూడి గ్రామంలో 70 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని చిమ్మపూడి కాంగ్రెస్ అధ్యక్షులు పాపయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇండ్లు నిర్మించుకునే వారికి బేస్ మట్టం లెవలు పూర్తయిన వారికి ఫస్టు విడత బిల్లు లక్ష రూపాయలు మంజూరు అయినవారు ఎంతో ఆనంద పడుతున్నారు వారి ముఖాలలో చిరునవ్వు కనపడతా ఉంది దానిలో భాగంగా గురువారం ఎస్సీ కాలనీలో పాలాభిషేకం చేయడం జరిగినది ఎస్సీ వాసులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచినారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జానబోయిన పాపయ్య కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కొట్టేరు నర్సి రెడ్డి షేక్ రహీం భాష దొంతు వెంకన్న కోటేరు శశిధర్ రెడ్డి తూము సత్యనారాయణ కన్నం నరేష్ గుండ్ల గోవర్ధన్ బలుగూరి రవి మోదుగు ఏసులు కాలనీ పెద్ద మాదిగ కోటయ్య తోట పెళ్లి బిక్షం కన్నం కృష్ణయ్య బాబు మొదలగువారు కాలనీవాసులు పాల్గొన్నారు.

## 14న విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం పుస్తకావిష్కరణ

**- ముఖ్య అతిథిగా హాజరు కానున్న జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్**




**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**

వర్ధమాన రచయిత నరేష్ జిల్లా రచించిన విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం పుస్తకావిష్కరణ, పరిచయ సభ ఈ నెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని ఆక్స్ ఫర్డ్ హైస్కూల్‌లో జరుగుతుందని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వనజీవి రామయ్య జీవిత చరిను నరేష్ జిల్లా పుస్తకంగా మలిచినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయిత, విమర్శకులు సైదులు ఐనాల, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ సామాజిక వేత్త కడవెంటి వేణుగోపాల్, ప్రముఖ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవి నయీమ్ పాషా, ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి జాఫర్ మతీన్, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, సాహిత్య పోషకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా తాను కృషి చేయడం జరుగుతుందని స్థానిక నియోజవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశం లో గ్రామంలో సంక్షేమ పథకాలు అందుతున్న లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారు త్వరగా నిర్మాణం పూర్తి అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు నిరంతర ప్రక్రియ అని పేదలందరికీ సొంత ఇల్లు ఇచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక ఎంతో మంది పేదవారు ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయించడం జరిగిందని అంతేకాకుండా సన్న బియ్యం అందజేసి ప్రభుత్వం పేదవాడి కడుపు నింపుతుందని ఆయన అన్నారు.రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ వచ్చి రైతులకు సహాయం చేస్తుందని అన్నారు.రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని,రైతులను ఇబ్బంది పెట్టవద్దని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్వాక్రా మహిళలకు రుణాలు అందించే విషయంలో నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసేవిధంగా కృషి చేయాలని ఐకేపీ అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రతి పేద మహిళను ఆర్థిక అభివృద్ధి చేయాలనే వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన తమ సమస్యను తన దృష్టికి తీసుకురావాలని కోరారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు, తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఐకేపీ ఏపిఎం విజయ, ఏపివో వీరభద్రస్వామి, ఏయ్ వేణుగోపాల్ మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు వైద్యాధికారి మధు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం,మాజీ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



ఉడుముల లక్ష్మారెడ్డి గంగిరెడ్డి వెంకటరెడ్డి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బండారు సాంబ కస్తూరి లింగయ్య,యువజన నాయకులు కొరస ఆనంద్ తోలం అర్జున్ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

- బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ నుండి 80 కుటుంబాలు బిల్లం సాంబశివరావు,కేత ప్రసాద్, పూణేం జగన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొరపాలనలో పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా,అభివృద్ధిలో వెనుకబడిందని,కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని,పేదవాడికి ఎటువంటి ప్రయోజనాలు కలగకుండా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ రానున్న రోజులలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పేరం వెంకటేశ్వర్లు,దాట్ల రాజేష్ ,కోర్స బాలకృష్ణ, సాగర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,సుంకరి రమణ,కంది సుబ్బారెడ్డి,ఉడుముల లక్ష్మారెడ్డి,గంగిరెడ్డి వెంకట రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వ్యకాస జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :



ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గురువారం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్‌ను కుదిస్తూ ఉపాధి కూలీల పొట్టగొడుతుందన్నారు. పనిప్రదేశంలో ఫోటోలు తీసే పద్ధతిని రద్దుచేయాలన్నారు. అనంతరం ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల నాగమణి, లక్ష్మణరావు, బోడా నాగమణి, శైలజ, కళ్యాణి, రజిత, వాసవి, రవి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11:

మండల పరిధిలోని దుగినేపల్లి మాజీ ఎంపిటిసి ఎగ్గడి ఉమాదేవి అనారోగ్యంతో మణుగూరు లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఉమాదేవిను గురువారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# సీఐటీయూ ఓపెన్ బ్యాలెట్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సొంతింటి కల నెరవేర్చాలని, సింగరేణి వ్యాప్తంగా 25డిమాండ్లతో కూడిన బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా కార్మికులు పాల్గొనడంతో విశేష స్పందన లభించినట్లు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వల్లూరి వెంకటరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారపు లక్ష్మణరావు, గద్దల శ్రీనివాసరావు, రేపాకుల శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, సుమన్, విల్సన్, బొల్లం రాజు, నైనారపు నాగేశ్వరరావు, ముజాఫర్, కిరణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

- పలు కుటుంబాలను పరామర్శ
- ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేకు ఘన సన్మానం

కరకగూడెం, ప్రభాతవార్త:



ఏజెన్సీ లో కార్యకర్తలకు జోష్ పెంచేందుకు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు,పినపాక మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మండలంలో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అనంతరం గ్రామంలో కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ..ఏ ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని,గెలుపు కోసం కార్యకర్తలు సైనికునిల పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం చొప్పాల గ్రామ పంచాయితి పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు జాడి మురళీధర్,జాడి నరసింహారావు అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జాడి రామనాథం తల్లి లక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు,పినపాక మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు దశ దినకర్మలకు హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పిచ్చిమొక్కల తొలగింపుకు చర్యలు చేపట్టాలి

- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు

సామాజిక కార్యకర్త బాబూరావు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని సోలార్ విద్యుత్, ఎస్ఎంఎస్ ప్లాంట్‌తో పాటు పీకేఓసీ, పీవీకాలనీల్లో పిచ్చిమొక్కలు పెరగడం వలన విషసర్పాలు సంచరిస్తున్నాయని, సింగరేణి యాజమాన్యం పిచ్చిమొక్కల తొలగింపుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఎస్ఎంఎస్ ప్లాంటులో ఒక ప్రైవేటు వాహనడ్రైవర్ పాము కాటుకు గురై నరకయాతన అనుభవించారని, ఏరియాలో పశువులు, కుక్కలు, కోతుల బెడద కూడా విపరీతంగా ఉందని వీటిని కూడా నివారించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఓపెన్ బ్యాలెట్ నిర్వహించిన సిఐటియు..

**ఇల్లందు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**



సింగరేణి కార్మికులకు సొంతిల్లు కల నెరవేర్చాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం జెకె 5 ఓసి, జిఎం ఆఫీస్, వివిధ డిపార్ట్మెంట్ల వద్ద ఓపెన్ బ్యాలెట్ ను నిర్వహించారు. సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున సెక్యూరిటీ సిబ్బందిని మోహరించి భారీ ఎత్తున బందోబస్తు నిర్వహించి, కార్మికులను ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా నివారించేందుకు ప్రయత్నించింది. నాయకులను గేట్ లోపలికి పోకుండా ఆంక్షలు విధించినప్పటికీ కార్మికులు ఓపెన్ బ్యాలెట్ లో పాల్గొన్నారని ఆ సంఘ నాయకులు అబ్దుల్ నబి, బ్రాంచ్ కార్యదర్శి ఎం.డి అబ్బాస్ తెలిపారు. 202425 ఆర్థిక సంవత్సర లాభాలు ప్రకటించిన యాజమాన్యం 35 కార్మికులకు చెల్లించాల్సి ఉంది. దాంతోపాటు సొంతింటి పథకం అమలు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ 42 వేల కోట్ల రూపాయలను యాజమాన్యం తిరిగి రాబట్టాలని కోరారు. అదేవిధంగా మారు పేర్ల సమస్యను కూడా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాన్ కార్డు, ఆధార్ కార్డు లింక్ కాకపోవడంతో అధిక మొత్తంలో కార్మికుల నుండి ఇన్కమ్ టాక్స్ రికవరీ అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెల్లిస్తున్నట్లుగా అలవెన్స్ ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు కూడా చెల్లించాలన్నారు. మెడికల్ బోర్డు సమావేశాన్ని ప్రతి నెల నిర్వహించి గతంలో లాగా అన్ఫిట్ ఇన్వాల్యుడేషన్ చేయాలన్నారు. క్లారికల్ టెస్ట్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు కూడా టెస్ట్ నిర్వహించలేదని వాపోయారు. తక్షణమే కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాండూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జేబీపీ పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా నిట్ట నరసింహారావు నియామకం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా పట్టణంలోని ఎర్రగుంటకు చెందిన నిట్ట నరసింహ రావును నియమిస్తూ గురువారం జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా కామేష్ మాటాడుతూ... బహుజన రాజ్య స్థాపనకు ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని, 85 శాతం ఉన్న బహుజనులందరూ ఏక తాటి పైకి వచ్చి రాజ్యాధికారం సాధించాలని కోరారు. అదేవిగంగా పట్టణ అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ ప్రజలు ఎగుర్కొంటున్న సమస్యలపై పట్టణ వ్యాప్తంగా పర్యటించి సమస్యల పరిష్కారం కోసం బూత్ స్థాయి నుండి కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నరసింహారావు ఆధ్వర్యంలో 30మంది యువకులు పార్టీలో చేరారు. వారికి యెర్రా కామేష్ పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్ నరసింహ రావు ను అభినందించారు. బొల్లం రఘు, వంక వసంత్, చాణక్య, నిట్ట వరుణ్, కొలుకుల పవన్, గుడివాడ ఆదిత్య తదితరులు పార్టీలో చేరారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అందించాలనే సంకల్పం తో ఈ ఏడాది వానాకాలం ముందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెంలో అన్ని మండలాలలోను ఎంపిక చేసుకున్న గ్రామాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన, జిల్లాకు అనుకూలమైన నాణ్యమైన వరి విత్తనాలు డబ్ల్యూ జి యల్ 1537, డబ్ల్యూ జి యల్ 44 మరియు పెసర విత్తనం ఎంజి జి 295 అనే రకాలను 800 విత్తన కిట్లను రైతులకు అందించారు. ఆయా పంటల రకాల పనితీరును, పెరుగుదలను పరిశీలించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్తలు డా. టి.భరత్ మరియు డా. ఎన్.హేమ శరత్ చంద్ర లక్ష్మిదేవిపల్లి, బంగారు చలక మండలాలలోని చేతకొండ, ఉలవనూరు, మర్రిగూడెం గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలలో పర్యటించి రైతులతో చర్చించారు. విత్తన కిట్ లలో ఇచ్చిన వరి రకాలు సుమారు 2225 పిలకలు చేసిందని, ఆరోగ్యమైన పైరుతో మంచి దిగుబడిని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దమ్మతల్లి ఆలయం ముస్తాబైంది. ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఆలయ పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, చెరుకూరి శేఖర్‌బాబులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## బహుజన బతుకమ్మ కరపత్రం ఆవిష్కరణ

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం వివరిస్తూ కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీవిముక్తి)రాష్ట్ర కన్వీనర్ పగిడేరు అరుణక్క, రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం హాజరై మాట్లాడుతూ... ప్రకృతి విధ్వంసంచేయడమంటే ప్రజలపై యుద్ధంచేయడమే, ప్రకృతివిధ్వంసం రద్దుచేయాలనీ, శాంతి స్వావలంబణ కోసం సెప్టెంబర్ 20నుండి అక్టోబర్ 03 వరకు బహుజన బతుకమ్మ కార్యక్రమం కొనసాగుతుంది. సెప్టెంబర్ 25తేదీనపాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో జరుగు బహుజన బతుకమ్మ కార్యక్రమానికి అధికసం ఖ్యలో ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ సంస్థల లాభలకోసం భారత దళారీ పాలక వర్గాలు ఊడిగం చేస్తున్నాయి. బహుజన సంస్కృతీ ని ధ్వంసం చేస్తున్నాయి. సహజ సంపద దోపిడీ కోసం ఆపరేషన్ కగార్ పేర ఆదివాసుల ను హతమారుస్తుంది. అభ్యరణ్యాల పేర ఆదివాసుల అడవుల్లోనుండి వెళ్లగొట్టుతున్నారు. ఆదివాసీలునేడు పరాయికరణచెందుతున్నాడు. అడవుల్లోని క్రూర మృగాలు గ్రామాల్లోకి రావడం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. కోతుల వల్ల పంటలు, నివాసాలు ధ్వంసం ఆవుతున్నాయి. ప్రకృతి కి మారుపేరైనా స్త్రీ రక్షణ కోసం బహుజన బతుకమ్మను ఎత్తిపడుదాం అన్నారు. గుట్టలను, గ్రామాలను ధ్వంసం చేసే కార్పొరేట్ కంపెనీ లకు వ్యతిరేకంగా పోరాడాలి. స్త్రీలపై అత్యాచారాలకు, హత్యకండా లకు, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పూల కవాతు కొనసాగించాలి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్, వాసం రుద్ర, కొండన్న, ఆదివాసీ నాయకులు వాసం మంగయ్య దొర పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

### - లాభాల వాటాకై హైదరాబాద్ తరలిన కార్మికులు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**




సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 20వేల రూపాయల బోనస్ తోపాటు, కార్మికుల జీతాలు పెంచాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఈనెల 12 న చలో భవన్ కు పిలుపునిచ్చిందని, గురువారం సింగరేణి ఎస్ అండ్ పిసి వద్ద ఇల్లందు జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి, ఎస్ ఏ నబి, బానోత్ రామ్ సింగ్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర జేఏసీ నాయకత్వం ఒకరోజు ముందే హైదరాబాదు చేరుకొని, కోదండరాం సార్, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే రామగుండం గారికి, సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ కి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకి, జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేకి, వినతి పత్రాలు అందజేస్తూ శుక్రవారం ప్రజాభవన్ కి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తరలివస్తున్న సందర్భంగా కార్మికులకు మద్దతుగా సహకారాన్ని అందించలని విజ్ఞప్తి చేస్తున్నారనీ అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అధికార పార్టీ, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు అందరికీ కలసి వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటందుకు, ప్రధానంగా సింగరేణి ఏరియాలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించిన కాంట్రాక్ట్ కార్మికుల, వేతనాలలో జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ మీకు ఓట్లు వేసి గెలిపించిన ఈ కార్మికులకు, ప్రజా భవన్ కు వచ్చి మద్దతు తెలిపి సహకారాన్ని అందించాలని జీతాలు పెంచే విధంగా చూడాలని లాభాలలో 20వేల రూపాయలు చెల్లించే విధంగా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారని అన్నారు. శుక్రవారం రోజున హైదరాబాదులో గుర్తింపు సంఘంతో జరుగుతున్న స్ట్రక్చర్ మీటింగ్లో కాంట్రాక్టు కార్మికులకు, లాభాల వాటా 20 వేలుపెంచి సింగరేణి ఇచ్చే విధంగా గుర్తింపు సంఘం జోక్యం చేసుకోనీ సింగరేణి అధికారులతో చర్చించాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులతో చలో ప్రజాభావన్ కి సమయాన్ని పాటిస్తూ హైదరాబాద్‌కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ తాళ్లూరి కృష్ణ కొత్తపల్లి రఘు పాల్గొన్నారు.

## నేటి నుంచి డిపార్ట్‌మెంటల్ పోటీలు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే వివిధ డెపార్ట్మెంటల్ పోటీల వివరములను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. 12వ తేదీన కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో బాస్కెట్ బాల్ క్రీడా, 13వ తేదీన గౌగౌతపూర్‌లోని లాన్ టెన్నీస్ కోర్టులో లాన్ టెన్నిస్ క్రీడా, 14వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడలు ఉంటాయని చెప్పారు. ఈ క్రీడలలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన క్రీడాకారులు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అలాగే సంబంధిత జనరల్ కెప్టెన్‌ను సంప్రదించుకొని క్రీడలలో పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పాల్గొని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని, అలాగే ఉద్యోగులు ఇటువంటి ప్రమాదాలు (దెబ్బలు) తగిలించుకోకుండా పాల్గొనాలని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ప్రత్యేక పిలుపునిచ్చారు.

## లంబాడీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించంలంబాడి పోరాటహక్కుల సమితి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :**
లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదని రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాజేష్ నాయక్ అన్నారు. గురువారం దమ్మపేట మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ఎమ్మెల్యే వెంకట్రావు, సోయం బాబురావు అసత్య ఆరోపణలు చేస్తూ సుప్రీంకోర్టులో లంబాడీలపై దాఖలైన కేసు కు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి లంబాడి, గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారని ఇది సబబు కాదన్నారు. జీవో నెంబర్. 3 ,5 వ షెడ్యూల్ 1/70 పైసా చట్టం పాలకులు, అగ్రవర్ణాలు కాలరాస్తు ఉంటే రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకులు గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మాని లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని అలాంటివారి పట్ల గిరిజన తెగలుగా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 14వ తేదీన కొత్తగూడెంలో నిర్వహించే లంబాడి ఆత్మకూరు ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ బాలాజీ నాయక్, కేశవ నాయక్, మోహన్ నాయక్, భాస్కర్ రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు గౌతమ బుద్ధ సేవా సమితి చేయుత

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :**
గౌతమ బుద్ద సేవ సమితి ఆధ్వర్యంలో మల్కారం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ద కుటుంబీకులు తోట పోతమ్మ, కాంతమ్మ లకు అదే గ్రామానికి చెందిన అంకత మల్లికార్జున రావు లకు దమ్మపేట ఎస్సై సాయి



కిషోర్ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు, బియ్యం, పండ్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గౌతమ్ బుద్ద సేవా సమితి సభ్యులను అభినందించారు. గౌతమ బుద్ద సేవాసమితి ఆధ్వ ర్యంలో యువత మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్న నలు పొందాలని ఆకాంక్షి ంచారు. పలు సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తున్న యువతను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గౌతమ్ సేవా బుద్ద సమితి సభ్యులు షేక్ అజీమ్, పాలడుగుల అబ్బులు, షేక్ జాన్ పాషా, రొయ్యల కుమార్, ఇడ్లీ రాజు, నల్లపు సుహాసిని, సహస్ర మోటార్స్ రెడ్డి, సోమిరెడ్డి, జానీ, సోము తదితరులు పాల్గొన్నారు.

## జాతి స్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :**
ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ టోర్నమెంట్ జిల్లా స్థాయిలో ఓపెన్ క్యాటగిరిలో మండల పరిధిలోని పట్వారి గూడెం పాఠశాల నుండి మ్యాథ్స్ లో బి. వినోద్ కుమార్, నాగుపల్లి పాఠశాల నుండి సోషల్ లో సిహెచ్ .రాము, జిల్లాస్థాయి ఓపెన్ క్యాటగిరిలో సిహెచ్ రాము బ్యాడ్మింటన్ క్రీడల్లో ఎంపిక కావడం జరిగింది. 45 ప్లస్ విభాగంలో బి. వినోద్ కుమార్ జిల్లాస్థాయిలో బ్యాట్మెంటన్ క్రీడలో మొదటి స్థానం, పరుగు పందెం ద్వితీయ శ్రేణిలో ఎం. నాగాచారి విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులను దమ్మపేట టీఎస్ యుటిఎఫ్ అభినందనలు తెలియజేసింది.



## ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

### మండల పర్యటనలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలో పర్యటించిన జారె పలువురికి ప్రభుత్వం తరపున మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారుల ఇళ్లకే వెళ్లి నేరుగా అందజేశారు. అదే విధంగా అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని బచ్చువారిగూడెం గ్రామంలో రూ.12 లక్షల



వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఊట్లపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మరణించిన కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేశారు. మండల కేంద్రంలోని అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రూ.13.81 కోట్లతో మండల వ్యాప్తంగా నిర్మించనున్న బీటీ రోడ్ల పనుల వివరాలు తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలో గల పసుపులేటి నాగేశ్వరమ్మకి అత్యవసర సర్జరీ నిమిత్తం రూ.1.50లక్షల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. నారంవారిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.4 లక్షల వ్యయంతో



నిర్మించనున్న టాయిలెట్లకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అచ్యుతాపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ గోడకు కూడా శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం నాయకులు జూపల్లి రమేష్, అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు, సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో హలో శుభోదయం నిర్వహించిన ఎమ్మెల్యే జారె

### ప్రజా సమస్యలపై ఆరా

### పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు

**దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలో గురువారం ఉదయం హలోశుభోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నాచారం, సీతారాంపురం గ్రామపంచాయతీలలో హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించిన జారె



గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగత గ్రామాభివృద్ధి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తనని సంప్రదించాలని భరోసా ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. నాచారం గ్రామంలో యరగొర్ల రాఘవులు!!నాగరత్నంల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మంచినీటి ట్యాంకర్ ను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయగా దానిని ప్రారంభించి వారి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ ఎల్లిన రాఘవరావు, మండల పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, జల్లిపల్లి కిషోర్, యరగొర్ల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**దమ్మపేట, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):**
అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జిలకర పద్మ డిమాండ్ చేశారు. గురువారం మండలపల్లి సిఐటియు కార్యాలయంలో సూరమ్మ అధ్యక్షతన జరిగిన సభలో పద్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తోపాటు విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసమే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగి ంచటం అన్యాయమని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 1వ తరగతికి సిద్ధం చేయడానికి ఐదేళ్ల లోపు పిల్లలందరినీ ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పాఠశాలలో నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని ఇది అమలు జరిగితే అంగన్వాడి కేంద్రాల్లోని ప్రీ స్కూల్ పిల్లల మొత్తం ఖాళీ అవుతారని అన్నారు. అంటే కొత్త రూపంలో ఐసిడిఎస్ ను వదిలించుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేయడం సరైనది కాదని అన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ దమ్మపేట మండల నూతన కమిటీ ఎన్నుకోగా అధ్యక్షురాలుగా సోయం సూరమ్మ, కార్యదర్శిగా కొరస తిరుపతమ్మ, కోశాధికారిగా నూనావత్ రాజ్యలక్ష్మి తో పాటు ఇతర కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, మండల నాయకులు మురహరి రఘు, రాజ్యలక్ష్మి, జయ, వెంకటేశ్వరమ్మ, తిరుపతమ్మ, శాంతి, మంగాదేవి, శిరోమణి స్రవంతి, పద్మ పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలి

## పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వ రికార్డులతో సంబంధం లేకుండా యూరియా సరఫరా చేయాలి




**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
సాగు భూములు ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాల ని, యూరియా సకాలంలో అందించాలని, పాస్ పుస్తకాలు లేని రైతులకు కుడా యూరియా సరఫరా చేయాలని, పత్తి దిగుమతి సుంకం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి మండల కేంద్రంలో రైతులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ఉపాధ్యక్షు లు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో 100 సంవత్సరాల నుంచి మూడు, నాలుగు తరాల నుంచి సాగు చేస్తున్న భూములకు పట్టాదా రు పాస్ పుస్తకాలు జారీ చేయకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని మండలంలో పోరంబోకు భూములు, ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూములు సాగు దారులకు పట్టాదారు పాస్ పుస్తకాలు భూ భారతి చట్టం లో భాగంగా మంజూరు చేయాలని కోరారు. నిషేధిత జాబితాలో ఉన్న భూ ములను పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని, సాదాబై నామ్ ప్రకారం ప్రస్తుత సాగుదా రులకు పట్ట దారుపాస్ పుస్తకా లు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి యూరియా సకాలంలో దిగు మతి చేసుకోకపోవడం తెలం గాణ రాష్ట్రంలో ఉన్న రామ గుండం ఎరువుల ఫ్యాక్టరీతో పాటు వర్షాలు ఉన్న పరిశ్రమ ను ఉత్పత్తి నిలిపివేయడంతో యూరియా కొరత ఏర్పడిందని రైతులకు అవసరమైన యూరి యా సకాలంలో అందించాలని కోరారు. అనేక ప్రాంతాల్లో పట్టా దారు పాస్ పుస్తకాలు లేవనే పేరుతో రైతులకు యూరియా సరఫరా చేయటం లేదని ప్రభుత్వ రికార్డులలో నమోదు కాని రైతులకు ఆధార్ కార్డు ఆధారంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో పత్తి దిగుబడులు వచ్చి మార్కెట్లో విక్రయించే సమయంలో విదేశీ పత్తి దిగుమతి పై ఉన్న 11!! సుంకం ఎత్తివేసి అమెరికా నుంచి 40 లక్షల వేర పత్తి దిగుమతి చేయటం వలన బహిరంగ మార్కెట్లో పత్తి ధరలు పడిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఉందని విదేశీ దిగుమతి సుంకం పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు డిప్యూటీ తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూష ణం, సిఐటియు జిల్లా నాయకు లు బాదావత్ శ్రీనివాసరా వు, కామేపల్లి మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాయల సత్యనారాయణ, సకి నాల శ్రీనివాసరావు, వ్యవసా య కార్మిక సంఘం మండల అధ్యక్షులు అంజయ్య, కొల్లి పాక రామకృష్ణ, వీరభద్రం, ఉసేన్, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.




## బాలికలు ఆరోగ్యంగా ఉండి విద్యారంగంలో రాణించాలి



**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభా తవార్త :**
కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ వసతి గృహం ను డాక్టర్ శిరీష, పారామెడికల్ సిబ్బంది గురువారం సంద ర్శించి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశా రు. ముగ్గురు బాలికలకు డెంగ్యూ, మలేరియా పరీక్షల నిమిత్తం రక్త నమూనాలను సేకరించి ఖమ్మం హాస్పిటల్ కు పంపించారు. మొత్తం 65 మంది బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షి తమైన మంచినీరు త్రాగుట, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు, హ్యాండ్ వాష్ ప్రాధాన్యతను వివరించారు. ఈ శిబిరంలో హెచ్ఈఓ కే. వెంకటేశ్వర్లు, హెచ్ఎం నెహ్రూ, హాస్టల్ వార్డెన్ స్వర్ణలత, సూపర్వైజర్ డి. రాధాకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జి. తిరుమలయ్య, ఏఎన్ఎంలు అశ్విని, రమణ, ఉష, ఆశా కార్యకర్త ఎల్. విజయ పాల్గొ న్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు వీలైనంత త్వరగా నిర్మించుకోండి



**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇండ్లను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నిర్మించుకోవాలని, బిల్లులు కూడా అంత త్వరగా మీ అకౌంట్లో జమవుతాయని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో నిర్మిస్తున్న పలు ఇందిరమ్మ ఇండ్లకు మల్లి బాబు యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాజకీయాలు వర్గాలకతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మంజూరు చేసి, ఇండ్లను నిర్మించడం కార్యక్రమం కొనసాగుతూ ఉందని, అందులో భాగంగా కామేపల్లి మండలంలో 470 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని, అంతకు ముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించింద ని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా ల్ని పట్టించుకోకుండా స్వార్థంతో ఖజానాను లూటీ చేసినప్పటికీ, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంతో పాటు కొన్ని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, రైతులకు ఉచిత విద్యుత్తు కార్యక్రమం, గృహ అవసరాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ కార్యక్రమం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించిందని, ముఖ్యంగా మన ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ కల్పించినందుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, మేకల లక్ష్మీ నారాయణ, బొమ్మగాని వెంకన్న, గంట శ్రీను, బొమ్మగాని నాగేంద్రబాబు, బత్తుల వీరబాబు, గొడుగు రమేష్, వేముల నరసింహారా వు, వేముల నాగ శంకర్, మొగిలి శ్రీను, శీలం పుల్లయ్య, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం, బత్తుల రాంబాబు, బండి లక్ష్మీ నర్సు, తిరుమల కొండ బాబు, పంచాయతీ సిబ్బంది, ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
సింగరేణిమండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం పర్యటించి కుటుంబాలను పరామర్శించారు. కొత్తూరు తండా గ్రామానికి చెందిన మాజీ వార్డు మాలోత్ సఖ్య తల్లి మాలోత్ కోమటి దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాలర్పించారు. మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడపర్తి శ్రీను ఇటీవల మరణించడంతో వారి చిత్ర పటానికి పూలతో నివాలర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాజుమల్లాయిగూడెం గ్రామానికి చెందిన నున్నా కాంతయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. చీమలపాడు గ్రామానికి చెందిన కట్టెకోల రాంబాయి దశదిన కర్మకు హాజరై వారి పటానికి పూలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, ఆజ్మీరా బిక్కు లాల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పొలాగాని శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎంఈఓ



**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
:కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహాన్ని మండల విద్యాధికారి, స్పెషలా ఫీసర్ జి. వెంకట్ గురువారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వసతి గృహ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులతో ముచ్చటించుతూ విద్యాభివృద్ధిలో విద్యార్థుల శ్రద్ధాసక్తులతో ఉండాలని అదే విధంగా సిబ్బందికి వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అంతే కాకుండా వసతిగృహంలోని వంటగదిని, స్టోర్ రూమ్ను పరిశీలించారు. అవి పరిశుభ్రంగా ఉండటం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు వినియోగించుకుని విద్యాభివృ ద్ధిలో ముందు ఉండాలని కోరారు. వండిన వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోవసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :**
కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో గురువారం హుం డీని లెక్కించారు. కార్యనిర్వాహణ అధికారి వి ఎల్ వి వెంకటరావు, ఉమ పర్యవేక్షణ లో స్థానిక ఈవో నల్లమోతు శేషయ్య సమక్షంలో హుండీని లెక్కించారు. అమ్మవారి హుండీ ఆదాయము రూ:19,159 రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి పుల్లయ్య శర్మ, జూనియర్ అసిస్టెంట్, వరప్రసాద్, సిబ్బంది, గ్రామ పెద్దలు తోటకూరి శ్రీనివాసరావు, తోటకూరి సత్యమయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, నాగేశ్వరీ, రేణుక, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించిన తాసిల్దార్



**కామేపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:**
కామేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయాన్ని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా భోజనం చేసి మెనూ అమలును పరిశీలించారు. కేజీబీవీ నిర్వహణ, బాలికల హాజరు, ఉపాధ్యా యుల పనితీరును స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల ప్రగతి నివేదికలను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించుకోవాలని బాలికలను కోరారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతో విద్యా సామాగ్రి వితరణ

కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ వ్యాల్ సహకారంతో, స్ఫూర్తి ఫౌండేషన్ స్థానిక ప్రతినిధి వరకా రామారావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్థానిక దాతల సహకారంతో సేకరించిన, ఒక పలక, ఒక నోట్స్, ఒక బలపం అందించడంలో భాగంగా గురువారం విద్యార్థులందరికీ కావలసిన నోటుబుక్స్, క్రేయాన్స్, పలకలు, బలపాలు, పెన్సిల్స్ అందజేశారు. రాబోవు రోజుల్లో పేద విద్యార్థులకు చేయూతని అందించాలని మా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ మరిన్ని సౌకర్యాలు, స్టేషనరీ అందిస్తానని హామీ ఇచ్చి ఉన్నారు. వారికి పాఠశాల ఉపాధ్యాయుల తరఫున,



తల్లిదండ్రుల తరఫున, గ్రామస్తుల తరఫున హృదయపూర్వక అభినందనలు.




## అక్షరాస్యులుగా మార్చేందుకు వివోలకు శిక్షణ

కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:



కల్లూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి నివేదిత ప్రారంభించారు. మండల పరిధిలోని 23 గ్రామ సమాఖ్యలు గ్రామపంచాయతీలలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం శిక్షకులు సుధాకర్, మోలాలిలు నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 2027 సంవత్సరం వరకు పూర్తిస్థాయిలో అక్షరాస్యులుగా మార్చేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని శిక్షకులు తెలిపారు . నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా ప్రాథమిక విద్య వరకు జీవన నైపుణ్యాలు పెంపొందించడం కొరకు భవితంలో అనేక సమస్యలు పరిష్కరించుకోవాలంటే చదివే ఆయుధంగా అన్ని దానాల కన్నా విద్యాదానం మిన్న 15 సంవత్సరాలు దాటిన వారికి ప్రాథమిక విద్యను పూర్తి చేయాలని లక్ష్యంతో అనుకూలమైన సమయంలో విద్య నేర్చుకోవాలని ఈ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నట్టు వారి పేర్కొన్నారు. త్వరలో వాలంటీర్ల ద్వారా గ్రామాలలో గ్రామ సమైక్యలు వివో ఏలు సమన్వయంతో ఉచితంగా విద్య బోధన లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సమాఖ్యలు, వివోఏలు పాల్గొన్నారు.



## సింగరేణికాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించండి...

### - ఐఎన్టీయూసీబ్రాంచ్ కార్యదర్శి తీగల...

సత్తుపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :




సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి పి.వి.ఎన్ కాలనీలో నివసిస్తున్న ఉద్యోగులకు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించాలని ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నారు. గురువారం క్రాంతి కుమార్ పత్రికల వారితో మాట్లాడుతూ కాలనీలో దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కాలనీలో దాదాపు 350 కుటుంబాలు నివసిస్తున్నారని వీరంతా ఏ అవసరం వచ్చినా ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లి కావలసిన సామాగ్రి మార్కెట్ నుంచి కొనుక్కొని రావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల సౌకర్యార్థం షాపింగ్ కాంప్లెక్స్‌లో సూపర్ మార్కెట్, వెజిటేబుల్ మార్కెట్, గ్యాస్ ఏజెన్సీ లాంటి వివిధ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని క్రాంతి కుమార్ కోరుతున్నారు.

## పది వేల వేతన హామీని అమలు పరచాలని ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ధర్నా

కల్లూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:

పదివేల వేతన హామీని అమలు పరచాలని కోరుతూ ఐకెపి వివోఏల సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి వివో ఏల సంఘం జిల్లా కన్వీనర్ వేము నాగమణి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వివో ఏ లకు నెలకు 10,000 ఇస్తానని హామీ ఇచ్చారని, అట్టి హామీని అమలు పరచాలని, అదేవిధంగా పెండింగ్ వేతనాలను వెంటనే అందించాలని గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని ,నేరుగా వివోఏల ఖాతాలో వేతనాలు జమ చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వ్యక్తిగత, ప్రమాద బీమా, సౌకర్యం 10 లక్షలు సౌకర్యం



కల్పించాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, వివోఏలు రజిత, లలిత , వెంకట్రావమ్మ , కృష్ణవేణి మరియమ్మ ,మల్లిక, కోటేశ్వరి, దేవమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో "యాత్ర దానం" కార్యక్రమం ప్రారంభం...

### - డిఎం రాజ్యలక్ష్మీ...

సత్తుపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాత్ర దానం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ యాత్ర దానం గురించి గురువారం డిఎం రాజ్యలక్ష్మి పత్రికలకు విడుదల చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రత్యేకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను, పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలకు, ఉచిత విహారయాత్రలకు తీసుకెళ్లే వినూత్న కార్యక్రమాన్ని టిఎస్ ఆర్టీసీ చేపట్టిందని ఆమె తెలిపారు. ఆర్టీసీ ప్రారంభించిన వినూత్న సేవా కార్యక్రమం ఖియాత్రాదానంఖి అని ఆర్టీసీ డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి అన్నారు. ఇది ఒక సామాజిక సేవ మాత్రమే కాదని, సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి అని ఆమె అన్నారు. దీనిలో దాతలు, కార్పొరేట్ సంస్థలు, ప్రజాప్రతినిధులు విరాళాల ద్వారా యాత్రాదానంలో భాగస్వాములు కావచ్చున్నారు. విరాళం ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. బుకింగ్స్ కోసం స్థానిక ఆర్టీసీ డిపోను సంప్రదించాలని, వివరాలకు ఆర్టీసీ సత్తుపల్లి డీఎం 9959225962, 9866619189 సంప్రదించాలని కోరారు.

## అటవీ సంపద రక్షించే కీలక వ్యక్తులు అధికారులే...

### - అటవీ అమరవీరుల దినోత్సవంలో ఎమ్మెల్యే..

సత్తుపల్లి సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :





అటవీ సంపదను రక్షించే కీలక వ్యక్తుల్లో ఆ శాఖ అధికారులే కీలకమని ఈ సంపదను రక్షించే సమయంలో ఎందరో అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారనికొందరు అమరులైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి అటవీ టింబర్ డిపోలో గురువారం ఎఫ్డిఓవి మంజుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు టింబర్ డిపోలో అటవీ సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, కల్లూరు ఏసీపీ అనిశెట్టి రఘులు అమరవీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అడవిలోని ఎంతో విలువైన మారుజాతి వృక్ష సంపదను, అటవీ భూములు, అడవుల్లో వాగులు వెంట,అడవుల్లో లభిమైన విలువైన ఇసుకను రక్షించటంలో అటవీ అధికారులు కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అడవి గొప్ప తనం, అటవీ శాఖ అధికారులు బాధ్యతాయుతమైన ఉద్యోగం, మొక్కలు పెంపకం, గిరిజనలుతో అటవీ శాఖ అధికారులు అనుసరించాలిసిన పద్ధతులు, అటవీని దోచుకొనే వారిపై కఠిన చర్యలు గురించి ఎమ్మెల్యే వివరించారు. అధికారులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో రైన్ కోట్, టార్చ్ లైట్, వాటర్ బాటిల్ వాటర్ బాటిల్స్‌ను ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ రఘు, సత్తుపల్లి ఏఎంసిచైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎఫ్డిఓ మంజుల, రేంజర్లు స్నేహలత, ఉమా, డిఆర్ఓ లు పిచ్చేశ్వరరావు, రామ్ సింగ్, శ్రీను, ఫారెస్టర్లు నాగరాజు, అరుణ్, నరసింహ రావు, బీట్ ఆఫీసర్స్, బీట్ క్యాంప్ ఆఫీసర్స్, ప్రైవేట్ వాచ్ మెన్ సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,మాజీ కౌన్సిలర్స్ నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగిలి సామెలు, గఫార్, భాస్కర్, అధికారులు అనాధికారులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన సైబర్‌క్రైం డీఎస్పీ అశోక్

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 11 - ప్రభాతవార్త:



ఇటీవల డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ గురువారం జిల్లా సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్‌లో డిఎస్పీగా భాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. బాధ్యతలు చేపట్టిన డీఎస్పీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

### సిపియం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్!!

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త :*

అనాసాగరం, ముదిగొండ మండలం లోని పమ్మి గ్రామాల మధ్య ఉన్న మంగాపురం మేజర్!! కాలువ బ్రిడ్జి శిధిలావస్థకు చేరిన పట్టించుకోకపోవడం అధికారులు నిరక్ష్యాన్లికి, ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందని సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం అనాసాగరం గ్రామంకు చెందిన రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పై అనాసాగరం సిపియం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిపియం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అనాసాగరం, పమ్మి గ్రామాల మధ్య కాలువపై నిర్మించిన బ్రిడ్జి ద్వారా అటు ముదిగొండ మండలం పమ్మి వైపు నుండి నేలకొండపల్లికి వచ్చే వారికి ఇటు నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి, కమలాపురం,



బాణాపురం, వల్లభి ద్వారా కృష్ణాజిల్లాలో ప్రవేశించేందుకు, చిరుమర్రి, లక్షీ మ్రపురం, వెంకటగిరి క్రాస్ రోడ్ ద్వారా ఖమ్మం చేరుకునేందుకు రైతులు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత కొంతకాలంగా బ్రిడ్జి శిధిలావస్థకు చేరుకోవడంతో బ్రిడ్జి పై నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్న రైతులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. రెండు గ్రామాల మధ్య సుమారు నాలుగు కిలోమీటర్లమేర నిర్మించిన బీటీ రహదారి సైతం గుంతల మయంగా మారడంతో రైతులు, ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారన్నారు. రహదారి అస్తవ్యస్తంగా మారడంతో అనేకమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాల పాలవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నిత్యం భయంతో వణికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణంతో పాటు రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత వర్షాలకు గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, లేనియెడల రైతులు, గ్రామస్తులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, గ్రామ సిపియం పార్టీ శాఖ కార్యదర్శి నున్న మధుసూదన్ రావు, రైతులు గడిపూడి వెంకటేశ్వర్లు, బొడ్డు బాబురావు, రాయపాటి సత్యానందం, దోమల పుల్లారావు, బొడ్డు రాము, ముదిగొండ మండల నాయకులు ఎస్.కళ్యాణ్, కొండమీద రఘుపతి, పమ్మి శాఖ కార్యదర్శి ఎస్కె నాగులుమీరా, రాధారపు బాబు, కొండమీది నరేష్, రాయవరపు బుచ్చయ్య, రాయబారపు యేసు, చావా శ్రీనివాసరావు, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి!!

### సిపియం పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు!!

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలని సిపియం పాలేరు డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. సిపియం పార్టీ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండలంలోని మూటాపురం గ్రామం నందు సిపియం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. రైతాంగ సాయుధ పోరాట అమరవీరులు భాగం వీరయ్య, చావా పట్టయ్య స్థూపాల వద్ద చిత్రపటాలకు సిపియం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరులో అనేకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి నేటి తరానకి స్ఫూర్తిగా నిలిచారన్నారు. సాయిధ పోరాటంలో నేలకొండపల్లి మండలంలో మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి నాయకత్వంలో అనేకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. భాగం వీరయ్య, రావులపల్లి సీతారామయ్యలను నెహ్రూ సైన్యాలు పట్టుకొని గుబ్బగుర్తి అడవుల్లో అత్యంత పాషవికంగా కాల్చి చంపారన్నారు. సాయుధ పోరులో 4 వేల మంది అమరవీరుల ప్రాణ త్యాగం ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేసి తెలంగాణ విముక్తి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ డివిజన్ నాయకులు బెల్లం లక్షి మ్మ, మండల నాయకులు ఇంటూరు అశోక్, సిపియం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి ఏలూరు రామారావు, నాయకులు గుగులోతు వీరు, చావా రామయ్య, జ్యోతి, రామచంద్ర, వెంకటయ్య, మందుల లక్ష మ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరూ ఖాతా కేవైసీ చేయించుకోవాలి..

### ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

*కూసుమంచి, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త) :*

ప్రతి ఒక్కరు తమ బ్యాంకు ఖాతాను కేవైసీ చేయించుకోవాలని ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఆర్బీఐ, డీఎఫ్ఎస్ సూచనల మేరకు గురువారం పాలేరు గ్రామంలో జన సురక్షా ప్రచార శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, ఆర్బీఐ జనరల్ మేనేజర్ ఎం.జి. సుప్రభాత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు ఆర్థిక భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులు ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు సేవలను




సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖాతాకు సంబంధించి ఏఒక్కరికీ కూడా నిగూఢమైన సమాచారం (పిన్ నంబర్, ఖాతా నంబర్, ఫోన్ నంబర్ తదితరాలు) అపరిచిత వ్యక్తులకు తెలపవద్దని సూచించారు. ఫోన్ కు వచ్చే లింకులు, యాప్ లను ఓపెన్ చేయవద్దని తెలిపారు. బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. మన ఖాతానుంచి ఏమైనా డబ్బులు బదిలీ అయితే, వెంటనే చేయాల్సిన పని టోల్ ఫ్రీ నంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు. బ్యాంకుకు వెళ్లి సమాచారం అందించాలన్నారు. ఈ నంబర్ లో సంప్రదిస్తే ఏసమయంలోనైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటారన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. పీఎంజేడీవై ఖాతాలకు ఉచిత కేవైసీ రీవెరిఫికేషన్,నామినేషన్ నమోదు సౌకర్యం, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధాన మంత్రి సురక్షా బీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, వివరాలు, నిష్క్రియ ఖాతాల యాక్టివేషన్, సైబర్ నేరాలు, డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాకారుల కళారూపాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి.






## పెన్షన్స్ పెంపు కోసం ప్రభుత్వం తో తాడో పేడో తేల్చుకుంటాం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*

పెన్షన్స్ పెంపు సాధన కోసం ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామని నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ తోళ్ళ సురేష్ హెచ్చరించారు.



తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి నందు ప్రచారం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తోళ్ళ సురేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో అమలు చేసిన విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. పెన్షన్స్ పెంచుతామని చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడస్తున్న రేవంత్ రెడ్డి పట్టించుకోవటం లేదని ఆయన విమర్శించారు. ఈ నెల 15వ తేదీన స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంను చేపట్టినట్లు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, రాయబారపు గురవయ్య, శ్రీను, రామదాసు, గుండెపొంగు శ్రీకాంత్, కుక్కల లక్షి మ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళను శరవేగంగా పూర్తి చేయాలి

### వన మహోత్సవంను విజయవంతం చేయాలి

### నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:*

వన మహోత్సవం కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం బుద్దారం రాయగూడెం గ్రామాల రహదారి ప్రక్కన నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం కొంగర, కట్టుకాచారం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీవో యం. యర్రయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను శరవేగంగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ లక్ష్యంను నెరవేర్చేందుకు లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణ పనులను చేపట్టాలని అన్నారు. గ్రామాలలో రహదారి కి ఇరువైపులా మొక్కలను నాటాలని ఆయన సూచించారు. నాటిన ప్రతీ మొక్కకు కంచెను ఏర్పాటు చేయాలని చెప్పారు. మొక్కల సంరక్షణ విషయంలో నిరక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. పారిశుద్ధం పనులు యుద్ధప్రాతిపధిక ను చేపట్టాలని ఆయన ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏ. గోపి, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ సంపదను బాధ్యతగా కాపాడుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి**

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ- వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్



సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి



సిద్ధార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ.. అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి-వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు విఫలయత్నం

**పంటలు పండేనా...ఎండేనా..?**

**వార్త ఎఫెక్ట్**

**స్పందించిన ఇరిగేషన్ అధికారులు**

**గజ ఈతగాళ్ల తో ప్రయత్నం**

**ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సమాలోచనలు**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 11 కాకతీయుల కాలంలో నిర్మించిన సుప్రసిద్ధ తుమ్మలచెరువు తూముల షట్టర్ల రిపేర్ల పై "పంటలు పండేనా ఎండేనా"అనే శీర్షికన గురువారం నాడు వార్త దినపత్రికలో ప్రచురించిన వార్తకు ఎట్టకేలకు సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించారు. గురువారం ఉదయం ఇరిగేషన్ శాఖ డిఈ రమేశ్, అడిషనల్ ఇంచార్జి ఏఈ సక్రు తుమ్మల చెరువు వద్దకు తూముల వద్దకు గజ ఈతగాళ్ల తో, ఆయకట్టు రైతులతో కలిసి చేరుకున్నారు. తూములను పరిశీలించిన పిమ్మట గజ ఈతగాళ్ల సహాయంతో షట్టర్లు లేపే ప్రయత్నం చేసినారు. షట్టర్ లేపటానికి ఉండే రాడ్డుకు షట్టర్ లకు అనుసంధానంగా అమర్చిన లింక్ విరిగిపోయి ఉండటంతో షట్టర్ పై చెత్త మట్టి పేరుకుపోవడంతో ఆ ప్రయత్నం వృధా అయ్యింది. ఈ క్రమంలో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇరిగేషన్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల్లో పంట సాగునీళ్ల అందక ఎండిపోతున్న పరిస్థితులు వున్నా, కనీసం పర్యవేక్షణ లేదని, గతంలో ఇక్కడ పనిచేసిన ఇరిగేషన్ ఏఈ తప్పిదం వల్లే ఈ అనర్థం జరిగిందని, పొలాలు కొన్ని పిలకలు వచ్చే దశలో, కొన్ని పొట్ట పోసుకునే దశలో, మరికొన్ని ఎరువులు అందించే దశలో ఉన్నాయని, ఈ క్రమంలో పంటకు నీళ్ల లేకపోవడంతో తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఇరిగేషన్ డిఈ ఆయకట్టు రైతులతో సమాలోచనలు జరిపి ఆయకట్టు రైతులతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ని ఏసీపీ ని సంప్రదించి వేలాది ఎకరాల్లో పంట నష్టపోతున్న రైతుల గోడును వినిపించి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సహాయాన్ని కోరారు. తక్షణమే వారు స్పందించి ఆయకట్టు రైతుల పొలాలు నీళ్ల లేక ఎండిపోతున్న దృష్ట్యా ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని తూములను పరిశీలించి వీలైతే షట్టర్ లు లేపే ప్రయత్నం చేయాలని ఆదేశించడంతో తుమ్మలచెరువు వద్దకు చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తూములను పరిశీలించారు. ప్రధాన తూము వద్ద నుండి ఫుల్ ప్రెజర్ తో కొద్దిపాటి నీటి ప్రవాహం ప్రవహించడంతో వారు కూడా వెనుతిరిగి వెళ్ళిపోయారు. అలుగు తూము వద్ద



పరిస్థితులను పరిశీలించి మరల రేపు ఒకసారి వస్తామని చెప్పి వెళ్లిపోయారు. శుక్రవారం మరోమారు ప్రయత్నం చేస్తామని, ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ డిఈ హామీ ఇచ్చారు. ఇలా రెండు మూడు ప్రయత్నాలు విఫలం కావడంతో ఆయకట్టు రైతులు గందరగోళంలో ఉన్నారు. వేలాది ఎకరాల్లో వేలాది మంది రైతుల పొలాలు సాగునీరు అందక ఎండిపోతున్నా క్షేత్రస్థాయిలో ఉన్న అధికారులు మాత్రమే స్పందిస్తున్నారు కానీ ఉన్నత స్థాయి అధికారులు స్పందించట్లేదని తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని తమ పంట పొలాలకు సాగునీరు అందించాలని రైతులు వేడుకుంటున్నారు. కార్యక్రమాల్లో ఆయకట్టు రైతులు మర్రి మల్లారెడ్డి, తుక్కాని రామిరెడ్డి, మాదిరెడ్డి వెంకటరెడ్డి, అక్కిన శ్రీనివాసరావు, ఆవుల రవి బిక్కసాని సత్యనారాయణ, తులసి వీరరాఘవులు, అడిదెల ప్రతాపరెడ్డి, పినికేసి సుధాకర్ రెడ్డి, బద్దం శంబిరెడ్డి, బద్దం వెంకటరెడ్డి పాల్గొన్నారు



## అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత..

**- అడవులు కేవలం వనరులు కాదు భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు...**

**- భద్రాద్రి జిల్లాలో అటవీ అమరవీరుల దినోత్సవం**

**- పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జిల్లా అటవీఅధికారి...**

కొత్తగూడెం, సెప్టెంబర్ 11 – ప్రభాతవార్త:



అడవులు కేవలం వనరులు కాదని, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు అని, అడవుల పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ విభాగం ఆధ్వర్యంలో, అడవులను కాపాడుతూ తమ ప్రాణాలను ధారపోసిన ధైర్యవంతులైన అటవీ అమరవీరులను స్మరించుకుంటూ 'అటవీ అమరవీరుల దినోత్సవం" గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి కిష్టగౌడ్ నేతృత్వంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ పోస్టాఫీస్ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా ఎంజీరోడ్, గణేష్ టెంపుల్, పాలకేంద్రం నుంచి కొత్తగూడెం అర్బన్ పార్క్ (ఫారెస్ట్ సెంట్రల్ పార్క్) వద్ద ముగిసింది. ఈ ర్యాలీలో జిల్లా వ్యాప్తంగా వివిధ అటవీ విభాగాల నుండి వచ్చిన దాదాపు 500 మంది అటవీ సిబ్బంది పాల్గొని, ప్రజలకు అటవీ సంరక్షణ, వన్యప్రాణి రక్షణ ప్రాముఖ్యతను తెలియజేశారు. ర్యాలీలో ప్లకార్డులు, బానర్లు, నినాదాలతో అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... "అటవీ అమరవీరులు తమ ప్రాణాలను అర్పించడం ద్వారా మనకు గొప్ప బాధ్యత మిగిల్చారు. అడవులు కేవలం వనరులు కాదు, భవిష్యత్ తరాలకు ప్రాణవాయువు. వారిని స్మరించుకోవడం ఘనత, వారి కలలను నెరవేర్చడం సమాజం బాధ్యత." అన్నారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ మాట్లాడుతూ... "అటవీ సిబ్బంది ప్రతిరోజూ ప్రమాదాలను ఎదుర్కొంటూ అడవులను కాపాడుతున్నారు. మాఫియా, వేటగాళ్లను అడ్డుకోవడంలో వీరు చూపుతున్న ధైర్యం అద్భుతం. పోలీస్ విభాగం ఎల్లప్పుడూ అటవీ సిబ్బందికి తోడుగా ఉంటుంది." అన్నారు. జిల్లా అటవీ అధికారి కిష్ట గౌడ్ మాట్లాడుతూ... "అటవీ అమరవీరుల దినోత్సవం కేవలం స్మరణ కాదు, మనకు కొత్త ఉత్సాహం. సహచరులు అడవులను రక్షించడానికి ప్రాణాలు అర్పించారు. వారి త్యాగం మనకు మార్గదర్శకం." అన్నారు. విధినిర్వహణలో మరణించిన చలమల శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సహా అటవీ సిబ్బందికి ఘన నివాళులు అర్పించారు. ఫోటోలు ముందు పూలమాలలు సమర్పించి, మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అటవీ అధికారులు, డివిజనల్ ఆఫీసర్లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ ,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్, బీట్ ఆఫీసర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, సిబ్బంది, బేస్ క్యాంప్ వాచర్స్ ,ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పర్యావరణ సంఘాలు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్లు యు. కోటేశ్వరరావు (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, కొత్తగూడెం), కరుణాకర చారి, (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, ఇల్లందు), బి. బాబు, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్, కిన్నెరసాని, కె. దామోదర్ రెడ్డి, (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, పాల్వంచ), ఎం.డి. మక్సుద్దీన్ , (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, మణుగూరు), సుజాత, (ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, భద్రాచలం), ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.